**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం


# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక : 98 | మంగళవారం, నవంబర్ 5, 2024 | ఎడిటర్: వేణుగోపాల్‌రెడ్డి | పేజీలు : 8 | వెల: రూ.2

## చదువును నిర్లక్ష్యం చేయవద్దు... గంజాయి, డ్రగ్స్ వంటివి పెను ప్రమాదం: సీఎం రేవంత్


**గత పదేళ్లలో విద్యావ్యవస్థ నిర్లక్ష్యానికి గురైందన్న ముఖ్యమంత్రి**

**త్వరలో స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తామన్న సీఎం**

**రాజకీయ పార్టీల రెచ్చగొట్టే ప్రకటనలతో ఉద్రేకానికి లోను కావొద్దని హితవు**

విద్యార్థులు చదువును నిర్లక్ష్యం చేయవద్దని... గంజాయి, డ్రగ్స్ వంటివి పెను ప్రమాదకరమని గుర్తుంచుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈరోజు విద్యార్థులతో పిచ్చాపాటిగా మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... గత పదేళ్లలో రాష్ట్రంలో విద్యావ్యవస్థ నిర్లక్ష్యానికి గురైందన్నారు. ప్రజాప్రభుత్వం విద్యా వ్యవస్థలో సమూల మార్పులను తీసుకువస్తుందని వెల్లడించారు. స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి యువతకు నైపుణ్య శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని నిర్ణయించినట్లు చెప్పారు. త్వరలో స్పోర్ట్స్ యూనివర్సిటీని కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. చదువుకు దూరంగా ఉంటున్న విద్యార్థులను యువజన సంఘాలు పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. స్కూల్స్, కాలేజీల్లో డ్రాపవుట్స్ సంఖ్య తగ్గాలన్నారు. యువత దీనిని

(మిగతా 2వ పేజలో)



## ఒలింపిక్స్ లో స్వర్ణం గెలిస్తే రూ.7 కోట్లు ఇస్తాం... దేశంలోనే నెంబర్ వన్‌గా ఏపీ: సీఎం చంద్రబాబు

**ఏపీ కొత్త క్రీడా విధానంపై చంద్రబాబు సమీక్ష**

**క్రీడా పోటీల్లో పతకాలు గెలిచేవారికి భారీగా ప్రోత్సాహకాలు**

**క్రీడా ప్రోత్సాహకాలు అందించడంలో దేశంలోనే నెంబర్ వన్ కానున్న ఏపీ**



## నేను ఫెయిలయ్యానని పవన్ అనలేదు

**డిప్యూటీ సీఎం మాటలను వక్రీకరిస్తున్నారు**

**సోషల్ మీడియాకు నేనూ బాధితురాలినే**

**మహిళలు రాజకీయాల్లోకి రావాలంటే ఆత్మాభిమానాన్ని తాకట్టు పెట్టాలా: అనిత**



## బంగ్లా చొరబాటుదారులకు జేఎంఎం, కాంగ్రెస్ మద్దతు

**ఓట్ల కోసం ఝార్ఖండ్ వ్యాప్తంగా వారికి నివాసం కల్పిస్తున్నారు**

**ఇలాగైతే ఆదివాసీలు తగ్గిపోతారు.. ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ ఫైర్**



## హామీల అమలెప్పుడు?

**6 గ్యారెంటీలు, డిక్లరేషన్లు ఏమయ్యాయి, రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలి**

**కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు దివాలా, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ధ్వజం**


**సమగ్ర సర్వే నివేదిక ఏమైంది? కులగణన పేరిట హడావుడి: సంజయ్**

## నీటి సంరక్షణతో కరువుకు చెక్!

**కరువు మండలాలపై ఉపముఖ్యమంత్రి పవన్ ప్రత్యేక దృష్టి**

**ఉపాధి నిధులతో 10 రకాల నీటి సంరక్షణ పనులు చేపట్టేందుకు చర్యలు**

**అధికారులతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు**



అమరావతి, నవంబరు 4 : రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన 54 కరువు మండలాలపై ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ప్రత్యేక దృష్టి సారించారు. ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి, ప్రజలు వలస పోకుండా నివారించాలని అధికారులను ఆదేశించారు. వర్షాభావం ఉన్న ఆయా ప్రాంతాల్లో ఉపాధి నిధులతో నీటి సంరక్షణ పనులు పనులు చేపట్టాలని సూచించారు. ప్రత్యేక బృందాలు పర్యటించి.. కరువును అధిగమించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధ్యయనం చేయాలన్నారు. దీంతో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కృష్ణతేజ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. గత ఐదేళ్లలో వైసీపీ సర్కార్ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడంతో ఈ పరిస్థితి ఏర్పడిందనే వాదనలు వినిపిస్తున్నాయి. నీటి వనరులను సమకూర్చే పనులు చేపట్టకపోవడం, చేసిన పనులే మళ్లీ చేపట్టడంతో

(మిగతా 2వ పేజలో)

## ఏడాదిలో వందేళ్ల విధ్వంసం!



**రాహుల్.. నిరుద్యోగుల వద్దకు వెళ్లగలరా?**

**కాంగ్రెస్ వైఫల్యాలు చిత్రగుప్తుడి చిట్టా**

**దోచుకుంటున్న సీఎం, మంత్రులు: కేటీఆర్**

హైదరాబాద్, నవంబరు 4 : కాంగ్రెస్ ఏడాది పాలనలో తెలంగాణ వందేళ్ల విధ్వంసానికి గురైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఎన్నికల్లో కల్లబొల్లి మాటలు చెప్పి, గద్దెనెక్కిన తర్వాత ప్రజల గొంతు కోశారని ధ్వజమెత్తారు. తెలంగాణకు వస్తున్న కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఇక్కడి పరిస్థితులు తెలుసుకోవాలని ఓ ప్రకటనలో సూచించారు. రైతులు, నిరుద్యోగులు, విద్యార్థులు, పోలీసులు, ప్రభుత్వ ఉద్యోగులు, ఆటోడ్రైవర్లు, చేనేత కార్మికులు, మూసీ, హైడ్రా బాధితులు.. ఇలా సమాజంలో అన్ని వర్గాలను వంచించారని ఆరోపించారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలంటూ ఊదరగొట్టి.. వాటిని అమలు చేయలేక చేతులెత్తేశారని ఎద్దేవా చేశారు. ఏడాదిలో కాంగ్రెస్ సర్కారు పాలనా వైఫల్యాలు చిత్రగుప్తుడి చిట్టా అంత ఉన్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ ట్విటర్‌లో మాత్రం పూర్తిగా రుణమాఫీ చేశామంటూ సిగ్గులేకుండా అబద్ధాలను ప్రచారం చేసుకుంటోందని, కనీసం రైతులు పండించిన పంటను కూడా కొనుగోలు చేయలేని దద్దమ్మల్లా తయారయ్యారని దుయ్యబట్టారు. 'మూసీ, హైడ్రా పేరుతో మీ సీఎం పేద, మధ్య తరగతి ప్రజల పొట్ట కొడుతున్నారు. తెలంగాణలో చిన్నపిల్లాడు పిలిచినా వస్తానంటూ బీరాలు పలికిన మీరు (రాహుల్)

(మిగతా 2వ పేజలో)

# ఒలింపిక్స్‌లో స్వర్ణం గెలిస్తే రూ.7 కోట్లు ఇస్తాం... దేశంలోనే నెంబర్ వన్‌గా ఏపీ: సీఎం చంద్రబాబు



క్రీడా పోటీల్లో పతకాలు సాధించే వారికి మంచి ప్రోత్సాహకాలు అందిస్తే క్రీడల పట్ల అందరికీ ఆసక్తి పెరుగుతుందని సీఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఇవాళ ఆయన రాష్ట్ర నూతన క్రీడా పాలసీపై అధికారులతో చర్చించారు. ఈ సమీక్ష సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఒలింపిక్స్, ఏషియన్ గేమ్స్, వరల్డ్ చాంపియన్స్, నేషనల్ గేమ్స్, ఖేలో ఇండియా గేమ్స్, నేషనల్ స్కూల్ గేమ్స్ లో పతకాలు పొందిన వారికి ఇచ్చే ప్రోత్సాహకాన్ని భారీగా పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటి వరకు ఈ ప్రోత్సాహకాల్లో హర్యానా రాష్ట్రం ముందుండగా.....ముఖ్యమంత్రి సూచనలతో కొత్త పాలసీలో అన్ని రాష్ట్రాల కంటే ఎక్కువ ప్రోత్సాహలు ఇచ్చే రాష్ట్రంగా ఏపీ అవతరించనుంది. ఒలింపిక్స్ లో బంగారు పతకం సాధించిన వారికి ఇప్పటి వరకు రూ.75 లక్షలు ఇస్తుండగా... ఇకపై రూ.7 కోట్లు ఇవ్వాలని నిర్ణయించారు. అలాగే రజత పతకం సాధించిన వారికి రూ.50 లక్షలు ఇస్తుండగా.....ఇకపై రూ.5 కోట్లు, కాంస్య పతకం సాధించిన వారికి ఇప్పటి వరకు రూ. 30 లక్షలు ఇస్తుండగా ఇకపై రూ.3 కోట్లు ఇవ్వాలని ముఖ్యమంత్రి సూచించారు. అంతేకాదు, ఒలింపిక్స్ లో పాల్గొన్న వారికి రూ.50 లక్షల చొప్పున ప్రోత్సాహకం ఇవ్వాలని సీఎం సూచించారు. అదే విధంగా ఏషియన్ గేమ్స్ లో బంగారు పతకం సాధించిన వారికి రూ.4 కోట్లు, రజత పతకం సాధించిన వారికి రూ.2 కోట్లు, కాంస్య పతకం సాధించిన వారికి రూ.1 కోటి చొప్పున ప్రోత్సాహకం ఇవ్వాలని సూచించారు. ఏషియన్స్ గేమ్స్ లో పాల్గొన్న వారికి రూ.10 లక్షలు ఇవ్వాలని పేర్కొన్నారు. వరల్డ్ ఛాంపియన్ షిప్, వరల్డ్ కప్ పోటీల్లో బంగారు పతకం సాధించిన వారికి రూ.50 లక్షలు, రజతం సాధించిన వారికి రూ.35 లక్షలు, కాంస్యం సాధించిన వారికి రూ.25 లక్షలు ఇవ్వనున్నారు. నేషనల్ గేమ్స్ లో బంగారు పతకం సాధించిన వారికి రూ.10 లక్షలు, రజతం సాధించిన వారికి రూ.5 లక్షలు, కాంస్య పతకం సాధించిన వారికి రూ.3 లక్షల ప్రోత్సాహం ఇవ్వాలని ప్రతిపాదనలు చేశారు. ఖేలో ఇండియా గేమ్స్, నేషనల్ స్కూల్ గేమ్స్ లో బంగారు పతకం సాధించిన వారికి రూ.2.50 లక్షలు, రజత పతకం సాధించిన వారికి రూ.2 లక్షలు, కాంస్యం సాధించిన వారికి రూ.1 లక్ష చొప్పున ప్రోత్సాహం ఇవ్వాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఒలంపిక్, ఏషియన్ గేమ్స్ లో పతకాలు సాధించిన వారికి గ్రూప్-1 ఉద్యోగులుగా నియమిస్తామని తెలిపారు. ఈ సూచనల ప్రకారం మార్పులు చేసి కేబినెట్ లో నూతన పాలసీ తీసుకురావాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, శాప్ ఛైర్మన్ అనిమిని రవి నాయుడు, అధికారులు పాల్గొన్నారు.

# హామీల అమలెప్పుడు?

## 6 గ్యారెంటీలు, డిక్లరేషన్లు ఏమయ్యాయి

## రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలి

## కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు దివాలా

## కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ధ్వజం

## సమగ్ర సర్వే నివేదిక ఏమైంది?

## కులగణన పేరిట హడావుడి: సంజయ్



హైదరాబాద్, నవంబరు 4 : "అసెంబ్లీ ఎన్నికల ముందు ఆర్భాటంగా ప్రకటించిన డిక్లరేషన్లు.. ఆరు గ్యారెంటీలు.. 400 హామీలు ఏమయ్యాయి..? ఎన్నికల ముందు మీరు స్వయంగా ప్రకటించిన రైతు భరోసా, నిరుద్యోగ భృతి, ఆడబిడ్డలకు తులం బంగారం, 17 పంటలకు బోనస్ ఎప్పుడు ఇస్తారు..? దళితబంధు ఉందా..? లేదా..? బీసీలు, గిరిజనులకు మీరిచ్చిన హామీలు ఏమయ్యాయి..? వాటిని ఎప్పటి నుంచి అమలు చేస్తారు..? స్పష్టమైన ప్రకటన చేయాలి" అని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు.. కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలైన హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ ఆర్థికంగా దివాళా తీశాయని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంపై పునరాలోచన చేస్తామని కర్ణాటక సీఎం ప్రకటించారని చెప్పారు. కర్ణాటక, హిమాచల్‌తో పోలిస్తే తెలంగాణ పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో రూ.7లక్షల కోట్లు అప్పు చేస్తే.. ఏడాది తిరక్కుండానే కాంగ్రెస్ ప్రభుత్వం సుమారు రూ.లక్ష కోట్ల అప్పు చేసిందని తెలిపారు. ఇంకా ఎక్కడి నుంచి అప్పులు తీసుకోవాలన్న విషయమై ఏకంగా టాస్క్‌ఫోర్స్ విభాగాన్నే ఏర్పాటు చేసిందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. రూ.2 లక్షల రుణమాఫీ హామీకి సంబంధించి ధైర్యముంటే హైకోర్టు సిటింగ్ జడ్జికి నివేదిక ఇవ్వాలని కిషన్‌రెడ్డి.. సీఎం రేవంత్‌రెడ్డికి సవాల్ విసిరారు. "రైతు సంఘాలు వెల్లడించిన వివరాల ప్రకారం.. రాష్ట్రంలో 38.63 లక్షల మంది రైతులకు రూ.33,265 కోట్లు రుణమాఫీ జరగాలి. కానీ, రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా పెట్టిన నిబంధనల ప్రకారం 22.23 లక్షల మంది రైతులకు రూ.17,869 కోట్లు మాత్రమే రుణమాఫీ జరిగింది. రాహుల్‌గాంధీ మాత్రం, తెలంగాణలో రూ.31వేల కోట్ల రుణమాఫీ చేసినట్లు సిగ్గులేకుండా ప్రచారం చేస్తున్నారు" అని కిషన్‌రెడ్డి మండిపడ్డారు. కాగా, మొన్నటి పార్లమెంటు ఎన్నికల్లో ఒక్క సీటు కూడా గెలుచుకోలేని కేటీఆర్ కూడా ప్రాంతీయ పార్టీల ప్రాధాన్యంపై మహారాష్ట్ర ఓటర్లకు పిలుపునివ్వడం విడ్డూరంగా ఉందని కిషన్‌రెడ్డి ఎద్దేవా చేశారు.

### మాజీ సర్పంచ్‌ల అరెస్టు సరికాదు: సంజయ్

కేసీఆర్ ప్రభుత్వ హయాంలో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే నివేదిక ఏమైందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు బయటపెట్టడం లేదో చెప్పాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం వర్దవెల్లి గ్రామం మిడ్‌మానేరు బ్యాక్‌వాటర్‌లో ముంపునకు గురైంది. అక్కడ గుట్టపై ఉన్న దత్తాత్రేయ స్వామి ఆలయానికి వెళ్లి నిత్య పూజలు, జయంతి ఉత్సవాలు నిర్వహించేందుకు బండి సంజయ్ బోటు సౌకర్యం కల్పించారు. సోమవారం బోటును ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. సమగ్ర కుటుంబ సర్వేలో కుటుంబం, మతం, ఆదాయం, ఆస్తుల వివరాలు నమోదు చేశారని.. ఇప్పుడు మళ్లీ కులగణన పేరుతో హడావుడి ఎందుకని అన్నారు. మాజీ సర్పంచ్‌లు రోడ్డెక్కి అడుక్కునే పరిస్థితికి గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ పాలకులేనని బండి సంజయ్ విమర్శించారు. పెండింగ్ బిల్లులు చెల్లిస్తామని ఆ రెండు పార్టీలు హామీలిచ్చి.. గాలికొదిలేయడం వల్లే ఈ దుస్థితి ఏర్పడిందన్నారు. సోమవారం కరీంనగర్‌లో సంజయ్ మీడియాతో మాట్లాడారు. పెండింగ్ బిల్లుల కోసం ఆందోళన చేస్తున్న మాజీ సర్పంచులను పోలీసులు అరెస్టు చేయడాన్ని ఖండించారు. ధాన్యం కొనుగోలులో ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని సంజయ్ మండిపడ్డారు. వడ్లకు బోనస్ ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని, దీనిపై రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

# చదువును నిర్లక్ష్యం చేయవద్దు... గంజాయి, డ్రగ్స్ వంటివి పెను ప్రమాదం: సీఎం రేవంత్

బాధ్యతగా తీసుకోవాలన్నారు. గంజాయి, డ్రగ్స్ లాంటి వ్యసనాల బారిన పడవద్దని విద్యార్థులకు, యువతకు ఆయన సూచించారు. పోటీ పరీక్షలకు సిద్ధం కావాలి తప్ప... కొన్ని రాజకీయ పార్టీల రెచ్చగొట్టే ప్రకటనలతో ఉద్రేకానికి లోను కావొద్దన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు సామాజిక స్పృహ కూడా అవసరమన్నారు. చదువుకున్న వారు ప్రయోజకులు అవుతారని... అయితే దానికి తోడు సామాజిక స్పృహ ఉంటే సేవ చేసి హీరోలుగా మారుతారన్నారు. తెలంగాణ పునర్నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలన్నారు.

# నీటి సంరక్షణతో కరువుకు చెక్!



నిధులు నిర్వీర్యమైపోయాయని అధికారులు చెబుతున్నారు. వర్షాలు పడకపోవడంతో శ్రీసత్యసాయి, అన్నమయ్య, కర్నూలు, చిత్తూరు, అనంతపురం జిల్లాల్లోని 54 మండలాలను తీవ్ర దు ర్భిక్ష ప్రాంతాలుగా ప్రభుత్వం పేర్కొంది. కమిషనర్ కృష్ణతేజ ఆయా జిల్లాల్లో చేపట్టాల్సిన పనులపై మార్గదర్శకాలు జారీచేశారు. పంటకుంటలు, అమృత్ సరోవర్ పనులు, కాంటూర్ కందకాలు, నీటి నిల్వ కందకాలు, ఇంకుడు గుంతలు, అంతర్గత కందకాలు, రింగ్ కందకాలు, భూగర్భజల సంరక్షణ పనులు చేపట్టనున్నారు. ఈ పనులకు సంబంధించి గ్రామా ల్లో ఒక రోజు ముందు దండోరా వేయించి గ్రామసభలో పనులను ఆమోదించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు ఉపాధి పనుల్లో పాల్గొనేలా ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కరువు నివారణ చర్యలకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ రాష్ట్రస్థాయి కమిటీ ఏర్పాటు చేసింది. ఉపాధి హామీ డైరెక్టర్ షణ్ముక్ కుమార్ నాయకత్వంలో జాయింట్ కమిషనర్ జె.సునీత, స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ బాలాజీ, డీఎల్‌డీఓ అనూరాధను సభ్యులుగా నియమించారు.

### నీటి సంరక్షణ పథకాలపై దృష్టి

ప్రత్యేక నీటి సంరక్షణ పనులు చేపట్టి వీలైనంత త్వరగా కరువు నివారణ చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు. పంటకుంటలు తవ్వి రైతుల పొలాల్లో, ప్రభుత్వ స్థలాల్లో భూగర్భజల మట్టం పెరిగేలా చర్యలు తీసుకుంటారు. పశువుల కోసం తాగునీటి చెరువులను నిర్మిస్తారు. ప్రజల కోసం తాగునీటి చెరువును ఉపాధి నిధులతో చేపడతారు. ఊట చెరువులు, బోరుబావుల వద్ద నీటి రీచార్జ్ ఫిట్‌లు, ప్రభుత్వ భవనాల పైకప్పుపై పడిన వర్షపు నీటి సంరక్షణ, కందకాల నిర్మాణం, చెక్‌డ్యాం మరమ్మతులు, చెక్‌డ్యాంల నిర్మాణం, మంచినీటి చెరువుల పునరుద్ధరణ, పశువుల చెరువుల పునరుద్ధరణ, వ్యక్తిగత భూముల్లో 25 రకాల పండ్ల తోటల పెంపకం, మునగ నర్సరీలు, పూలతోటలు, మల్బరీ తోటల పెంపకం, వ్యక్తిగత రైతుల భూముల్లో బహువార్షిక గడ్డి పెంపకం, వ్యక్తిగత సోక్‌పిట్‌ల నిర్మాణం, గ్రా మ పంచాయతీ, ప్రభుత్వ స్థలాల్లో గ్రామవనం, కాలువ గట్లపై, కొండ ప్రాంతాల్లో మొ క్కల పెంపకం, రోడ్లకు ఇరువైపులా అవెన్యూ ప్లాంటేషన్ చేపట్టాలని నిర్ణయించారు.

# ఏడాదిలో వందేళ్ల విధ్వంసం!



ఇన్నాళ్లూ ఎక్కడ దాక్కున్నారు? స్వయంగా అశోక్‌నగర్‌కు వచ్చి ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలకు నాది భరోసా అన్నావ్. ఆ నిరుద్యోగులను మోసం చేస్తున్నందుకు సిగ్గనిపించడం లేదా? ఇప్పుడు ఆటో డ్రైవర్లు, విద్యార్థులు, నిరుద్యోగులు, హైడ్రా బాధితుల వద్దకు వెళ్లే దమ్ముందా?' అని రాహుల్‌ని నిలదీశారు. సీఎం, మంత్రులు తెలంగాణను అడ్డగోలుగా దోచుకునే కార్యక్రమం పెట్టుకున్నారని, ఎవరి ట్యాక్స్ వాళ్లకు కట్టే పరిస్థితి తెచ్చారని కేటీఆర్ ఆరోపించారు. సీఎం బహిరంగంగానే ఆర్ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారన్నారు. ఇది చాలదన్నట్లుగా రూ.1.50 లక్షల కోట్లతో మూసీ ప్రాజెక్టును తెరపైకి తెచ్చారని.. ఈ సొమ్ములో ఢిల్లీ వాటా ఎంతో రాహుల్ చెప్పాలని నిలదీశారు.

# నేను ఫెయిలయ్యానని పవన్ అనలేదు

## డిప్యూటీ సీఎం మాటలను వక్రీకరిస్తున్నారు

## సోషల్ మీడియాకు నేనూ బాధితురాలినే

## మహిళలు రాజకీయాల్లోకి రావాలంటే ఆత్మాభిమానాన్ని తాకట్టు పెట్టాలా: అనిత



అమరావతి, నవంబరు 4 : డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఏం మాట్లాడారు? ఏం సందర్భంలో మాట్లాడారో కూడా తెలుసుకోకుండా సంబరపడుతున్నారంటూ హోం మంత్రి అనిత ఎద్దేవా చేశారు. అనిత విఫలమయిందని పవన్ కల్యాణ్ అన్నట్లు చూపించాలని ఆమె ఓపెన్ చాలెంజ్ చేశారు. అనంతపురం జిల్లా కేంద్రంలో పోలీస్ అధికారులతో సమీక్ష అనంతరం సోమవారం రాత్రి మంత్రి అనిత మీడియాతో మాట్లాడారు. 'పవన్ కల్యాణ్ బాధతో అన్న మాటలను వక్రీకరిస్తున్నారు. సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు పెట్టిన వారిని, కట్టు తప్పి ప్రవర్తిస్తున్న వారినీ అదుపులోకి తీసుకోవడంపై స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాం. అయినా అక్కడక్కడా పోలీసులు ఉదాసీనతతో వ్యవహరిస్తున్నారు. అది చూసి కడుపు మండి ఎవరైనా మాట్లాడతారు. రాజకీయం ముసుగులో నేరస్థులు చేసిన పనులకు పర్యవసానం నేడు చూస్తున్నాం. నేను చేస్తున్న పనికి ఆయన మద్దతిచ్చినట్లయింది. మరింత తీవ్రమైన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. మరింతగా సమీక్షించాల్సిన అవసరం ఉందని చెప్పారు. డిప్యూటీ సీఎంగా ఆయన చెప్పిన దానిని పరిగణలోకి తీసుకుంటాను. సోషల్ మీడియాకు నేనూ బాధితురాలినే. పవన్ కల్యాణ్ బయటపడ్డారు. నేను బయటపడలేదు అంతే. రాబందుల్లా మీద పడుతున్నారు. ఆ పెట్టే పోస్టులు నా పోలీస్ ఆఫీసర్లకే పంపించాలి. సిగ్గుతో పంపించలేక దిగమింగుకుంటున్నా' అంటూ గద్గద స్వరంతో అన్నారు. భావ ప్రకటనా స్వేచ్ఛా పేరుతో భయంకరమైన దాడి చేస్తున్నారంటూ... 'ఎవడో మా ఇళ్లల్లోని ఆడపిల్లల మీదకు వస్తామని పోస్టులు పెడుతుంటే చేతలు కట్టుకొని కూర్చోవాలా? సోషల్ మీడియాలో మూకుమ్మడిగా దాడి చేస్తున్నారు. ఆడవాళ్లు రాజకీయాల్లో రావాలంటే దిగజారాలా? మా ఆత్మాభిమానాన్ని తాకట్టు పెట్టాలా' అని మంత్రి అనిత అన్నారు. ఏదైనా సంఘటన జరిగినపుడు కిందిస్థాయి సిబ్బందిపై చర్యలు తీసుకోవడమే కాదు... ఉన్నతాధికారుల పనితీరుపైనా సమీక్షిస్తామని హోం మంత్రి స్పష్టం చేశారు. శ్రీసత్యసాయి జిల్లాలో గ్యాంగ్ రేప్ బాధాకరమని, గతంలోనే ఇలాంటి వారిపై చర్యలు తీసుకొని ఉంటే ఇలాంటివి పునరావృతం కాకుండా ఉండేవని అనిత అన్నారు.

### పవన్ వ్యాఖ్యల్లో వివాదం ఏమీ లేదు..

హోంశాఖను తాను తీసుకుంటానని పవన్ ఎక్కడా చెప్పలేదని, ఆయన వ్యాఖ్యల్లో వివాదానికి తావేమీ లేదని మంత్రి నారాయణ చెప్పారు. కొన్ని ఘటనల్లో న్యాయ, చట్టపరంగా చర్యలు తీసుకునేందుకు పోలీసులకు ఇబ్బందులు ఉండొచ్చని, దాని వల్ల కేసులు విచారణ ఆలస్యం కావచ్చన్నారు. ఎన్డీఏ ప్రభుత్వంలో ఎవరి మధ్యా పొరపొచ్చాలు లేవన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అందరినీ ఒకే తాటిపై నడిపిస్తున్నారని అన్నారు.

# బంగ్లా చొరబాటుదారులకు జేఎంఎం, కాంగ్రెస్ మద్దతు

## ఓట్ల కోసం ఝార్ఖండ్ వ్యాప్తంగా వారికి నివాసం కల్పిస్తున్నారు

## ఇలాగైతే ఆదివాసీలు తగ్గిపోతారు

## ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ ఫైర్



గర్వా, నవంబరు 4: ఝార్ఖండ్‌లోని హేమంత్ సోరెన్ ప్రభుత్వం రాష్ట్రమంతటా బంగ్లాదేశ్ చొరబాటుదారులకు నివాసం కల్పిస్తోందని ప్రధాని మోదీ ఆరోపించారు. వారికి పాలక కూటమి జేఎంఎం-కాంగ్రెస-ఆర్‌జేడీ పార్టీలు అండగా ఉన్నాయన్నారు. బుజ్జగింపు రాజకీయాలే వాటి ప్రధాన ఎజెండా మారిందని ధ్వజమెత్తారు, ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఆయన గర్వా, చాయిబాసాల్లో జరిగిన ర్యాలీల్లో ప్రసంగించారు. 'బుజ్జగింపులు పతాకస్థాయికి చేరాయి. ఈ మూడు పార్టీలూ సామాజిక సామరస్యాన్ని నాశనం చేస్తున్నాయి. చొరబాటుదార్ల ఓట్ల కోసం వారికి రాష్ట్రవ్యాప్తంగా నివాసం కల్పిస్తున్నారు. పాఠశాలల్లో సరస్వతీ వందనాన్నే అనుమతించడం లేదంటే ఎంత ప్రమాదకర పరిస్థితో ఊహించండి. పండుగల సందర్భంగా రాళ్ల దాడులు చేస్తున్నారు. ఇది చూపి అమ్మవారి వేడుకలు ఆపేస్తున్నారు. కర్ఫ్యూ విధిస్తున్నారు. చొరబాట్ల వ్యవహారం కోర్టుకెళ్తే.. అధికార యంత్రాంగం అదేమీ లేదని చెబుతోంది. ప్రభుత్వ యంత్రాంగంలోకి కూడా వారు చొరబడ్డారు. ప్రజల రోటీ, బేటీ, మాటీలను తీసుకెళ్లిపోతున్నారు. ఈ మూడు పార్టీల చెడు విధానాల వల్ల ఆదివాసీ జనాభా తగ్గిపోతుంది. నకిలీ సర్టిఫికెట్లతో చొరబాటుదారులకు అవకాశాలిస్తూ గిరిజనుల గుర్తింపు, గౌరవం, ఉనికినే హేమంత్ సర్కారు ప్రశ్నార్థకం చేసింది. చొరబాటుదార్లు మీ బిడ్డలను తీసుకెళ్లిపోతున్నారు. భూములు కబ్జా చేస్తున్నారు. మీ ఆహారాన్ని తస్కరిస్తున్నారు. జార?ండ్ జనసంఖ్యలో మార్పులకు పెద్దఎత్తున ప్రయత్నాలు జరుగుతున్నాయి. బీజేపీకి అధికారమిస్తే.. చొరబాటుదార్లు కబ్జాచేసిన భూమిని తిరిగి తీసుకునేందుకు కఠిన చట్టం తెస్తాం' అని ప్రకటించారు. గిరిజనుల రిజర్వేషన్‌ను కాంగ్రెస్ గుంజుకుంటుందని హెచ్చరించారు. దానిని తన ఓటుబ్యాంకైన ముస్లింలకు ఇస్తుందని చెప్పారు. గిరిజనులను గౌరవించే పార్టీ బీజేపీయేనని.. పలు రాష్ట్రాల్లో సీఎంలు, గవర్నర్లుగా నియమించిందని గుర్తుచేశారు. పార్టీ అధ్యక్ష పదవి గానీ, రాష్ట్రపతి పదవి గానీ కాంగ్రెస్ ఎప్పుడూ గిరిజనులకు ఇవ్వలేదని.. రాష్ట్రపతిగా తొలి గిరిజన మహిళ ఎన్నికనూ వ్యతిరేకించిందని చెప్పారు. ఆదివాసీల ముద్దుబిడ్డయిన మాజీ సీఎం చంపై సోరెన్‌ను అవమానించారని.. తనకు బెయిల్ రాగానే హేమంత్ ఆయన్ను ముఖ్యమంత్రిగా తొలగించి తాను గద్దెనెక్కారని, హేమంత్‌కు తన కుటుంబం కంటే ఎవరూ ఎక్కువ కాదన్నారు.

### 14 అసెంబ్లీ స్థానాల ఉప ఎన్నికల తేదీ మార్పు

ఉత్తరప్రదేశ్(9), పంజాబ్(4), కేరళ(1) రాష్ట్రాల్లోని 14 అసెంబ్లీ స్థానాల ఉప ఎన్నికల పోలింగ్ తేదీ మారింది. తొలుత ప్రకటించిన షెడ్యూల్ మేరకు ఆయా స్థానాలకు ఈనెల 13న పోలింగ్ జరగాల్సి ఉండగా.. వివిధ పండుగల నేపథ్యంలో 20వ తేదీకి మార్పు చేసినట్లు ఎన్నికల సంఘం సోమవారం ప్రకటించింది. అఖండ్ పథ్, కల్పతి రస్తోత్, కార్తీక పూర్ణిమ పండుగల నేపథ్యంలో పోలింగ్ తేదీని మార్చాలంటూ కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ, ఆర్ఎల్‌డీ సహా పలు పార్టీలు అంతకుముందు ఈసీని కోరాయి.



## హుజూర్నగర్ లోఅయ్యప్ప మాలధారణ వేసుకున్న అయ్యప్ప స్వామిభక్తులు

సుజిత్ గురుస్వామి ఆధ్వర్యంలో కార్తీక మాసం మొదటి సోమవారం మాలలు ధరించారు ఈ సందర్భంగా సుజిత్ గురుస్వామి మాట్లాడుతూ యువకులు గత కొన్ని సంవత్సరాలుగా మాలలు వేయడం అభినందనీయం అన్నారు మాలలు ధరించిన వారు 41 రోజులు ఎంతో నిజమైన నిష్ఠలతో ఉండాలని ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సుజిత్ గురు స్వామి రవి స్వామి లక్ష్మణ్ శేఖర్ స్వామి హరీష్ స్వామి రమేష్ స్వామి మహేష్ స్వామి పాల్గొన్నారు



## కీర్తిశేషులుడాక్టర్ సోమిరెడ్డి 8వర్ధంతి ఘనంగా జరుపుకున్నారు.

4/11/2024 న హుజూర్నగర్ పట్టణంలోని కీర్తిశేషులు డాక్టర్ సోమిరెడ్డి గారి ఆర్చి వద్ద సోమవారం నాడు సోమిరెడ్డి గారి శిష్య బృందం ఆధ్వర్యంలో వారి ఎనిమిదో వర్ధంతిని జరుపుకున్నారు. ముందుగా వారి చిత్రపటానికి కొప్పోజు సూర్యనారాయణ, ఎం వెంకటేశ్వర్లు గారు పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా వర్ధంతి సభను పురస్కరించుకొని కొప్పోజు సూర్యనారాయణ, ఎం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ హుజూర్నగర్ నియోజకవర్గం లో 50 సంవత్సరాల పాటు తన వైద్య సేవలను పేద ప్రజలకు అందించిన గొప్ప వ్యక్తిని వారు కొనియాడారు. ఎలాంటి సదుపాయాలు లేని రోజులలో ఇంటింటికి వెళ్లి వైద్య సేవలు అందించిన ఘనత వారికే దక్కింది. నిరుపేదలకు తక్కువ ధరల కు వైద్యం అందించిన మహానుభావుడని వారు కొనియాడారు.ఈ ప్రాంతంలో 50 మంది కి వైద్యం నేర్పించారు. వారి స్ఫూర్తితో వారి శిష్యులు నేటికి ఆయా గ్రామాలలో పేద ప్రజలకు వైద్యం అందిస్తున్నారు. వర్ధంతి సభలో ప్రజానాట్యమండలి కళాకారులు. సామాజిక కళాకారులు సోమిరెడ్డి గారి పై రాసిన పాటలను పాడి వినిపించారు.ఈ కార్యక్రమంలో సోమిరెడ్డి గారి శిష్య బృందం కస్తాల ఏడుకొండలు, సన్నిధి వెంకటేశ్వర్లు, బంగారు సుధాకరాచారి, రణప్పంగు సంజీవరావు. రమేష్, ఉపేందర్, శ్రీను, పట్టణ పుర ప్రముఖులు ఎల్లాల రాములు, చిట్యాల అమర్నాథ్ రెడ్డి, గుండా రమేష్, కంబాల శ్రీనివాస్, ముషం సత్యనారాయణ గుండు వెంకటేశ్వర్లు, దొంతగాని సత్యనారాయణ, గోపన బోయిన, వెంకటేశ్వర్లు, ఆకుల రాము, సప్పిడి బిక్షం, ములకలపల్లి సీతయ్య, తూముల నారాయణ, జక్కుల రమేష్, జడ శ్రీనివాస్ దేవర మల్లేశ్వరి, సుందరి పద్మ, మామిడి నరసయ్య మామిడి వెంకయ్య తదితరులు పాల్గొన్నారు



## జిల్లా ప్రజా పరిషత్ తెలంగాణ కులగన కుటుంబ సర్వే సమీక్ష సమావేశం

జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:భువనగిరి మండలంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో మధ్యాహ్నం 2 గంటలకు ' సామాజిక ,ఆర్థిక,విద్య,ఉపాధి,రాజకీయ మరియు కుల సర్వే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై ఎన్యూమరేట్ లైన ఉపాధ్యాయులకు ,సూపర్వైజర్ లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించ బడినది. ఇట్టి కార్యక్రమములోసీఈవోశోభ రాణి , ఎంపీడీవో శ్రీనివాస్ , తహసీల్దార్ శ్రీకాంత్ రెడ్డి , సిపోప్ సిపిఓ శ్యాముల్ ఎంపీఓ దినకర్, మాస్టర్ ట్రైనర్ నరేందర్ రెడ్డి , ఎంపీ ఎస్ఓ బాల్ నర్సయ్య గారు, ప్రత్యేక అధికారులు , ఎం ఈ ఓ నాగవర్ధన్ రెడ్డి గారు పాల్గొన్నారు.



## బిఈడి అభ్యర్థుల సమస్యలను పరిష్కరించాలని తొర్రూరు పట్టణ కేంద్రంలో నిరసన

జనసముద్రన్ న్యూస్ నవంబర్ - 4

మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండల కేంద్రలో బిఈడి అభ్యర్థులు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఈడీ అభ్యర్థులకు డీఎస్సీలో ఎస్ జి టి కి అవకాశం కల్పించాలని , స్కూల్ అసిస్టెంట్ ప్రమోషన్ కోటాలో ఎస్ జి టి లకు 20 శాతం మాత్రమే కేటాయించాలని మిగతా 80 శాతం స్కూల్ అసిస్టెంట్ పోస్టులను డైరెక్ట్ రిక్రూట్మెంట్ ద్వారానే భర్తీ చేయాలని ,టెట్ పరీక్షలో బయాలజీ సబ్జెక్ట్ వారికి మాథ్స్ సబ్జెక్ట్ ను వెంటనే తొలగించాలని, తెలుగు పండిట్లకు, తెలుగు అభ్యర్థులకు టెట్లో మూడో పేపర్ ఉండాలని , బిఈడి అభ్యర్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఈడీ అభ్యర్థులు రమేష్, అశోక్, సతీష్, జ్యోతి ,సరిత ,వనిత, స్వాతి ,రమ మొదలైన వారు పాల్గొన్నారు.

# వేల కుటుంబాల్లో వెలుగులు నింపుతున్న 'బూసిరెడ్డి శంకర్ రెడ్డి'

**- రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ గానూ తన మార్కు పాలన**

**- పినపాకలో ఆయన ఆశీస్సులుంటే గెలుపు ఖాయమని భావిస్తున్న అభ్యర్థులు**

**- రాజకీయాల్లోనూ రాణించాలని ఆకాంక్షిస్తున్న ప్రజలు**



జన సముద్రం న్యూస్, నవంబర్ 04 (భద్రాచలం) :

లౌక్యం అనే పదానికి నేడు పూర్తిగా అర్థం మారిందనే చెప్పవచ్చు. ఎవరి స్వార్థం వారు తమ అవసరాలను బట్టి ఎదుటి వ్యక్తులపై ప్రేమను ఒలకబోస్తూ తమ పనులు తాము సవ్యంగా అయ్యేలా సమయస్ఫూర్తిగా వ్యవహరిస్తున్నారు. కానీ లోపల ఒకలా.... బయటికి మరోలా ఉండకుండా డేరింగ్ అండ్ డాషింగ్గా దూసుకుపోయేతత్వం ఆయన సొంతం. తప్పు చేసిన వాడు భయపడాలి. కానీ మనం ఎందకు భయపడాలనే విధంగా ఆయన వ్యవహారశైలి ఉంటుంది. అలాగే అసెంబ్లీఎన్నికలు వచ్చాయేంటే పినపాక నియోజకవర్గంలో బరిలో నిలిచే అభ్యర్థులు ఆయన సహకారం కోరకుండా ఉండరంటే అతిశయోక్తి కాదు. ఒక విధంగా చెప్పాలంటే పినపాక నియోజకవర్గంలో ఆయన ఆశ్సీసులు ఉంటే అభ్యర్థి గెలుపు ఖాయమనే విధంగా అభ్యర్థులు భావిస్తారు. మరోపక్క బూర్గంపహాడ్ మండలంలో ఎంతో మంది యువతకు ఉపాధి కల్పిస్తూ ఎన్నో కుటుంబాల్లో వెలుగులు నింపుతున్న 'బూసిరెడ్డి శంకర్ రెడ్డి' గురించి 'జన సముద్రం న్యూస్' ప్రత్యేక కథనం... సారపాకలోని ప్రముఖ ఐటిసి కర్మాగారానికి అనేక కష్ట సమయాల్లో అండగా నిలుస్తూ... కర్మాగారం బాగుంటే యువతకు ఉపాధి లభిస్తుందనే ఉద్దేశంతో కర్మాగారానికి ఎదురైన పలు అవాంతరాలకు బూసిరెడ్డి అడ్డుగా నిలబడ్డారనేది యదార్థం. ఇది ఆ సమయంలో ఉన్న అధికారులతో పాటు శంకర్ రెడ్డి సన్నిహితులకు మాత్రమే తెలుసు. మరోపక్క భద్రాచలంతో పాటు బూర్గంపహాడ్ మండలంలోని ఎంతో మంది యువతకు ఐటిసి కర్మాగారంలో ఉపాధి కల్పిస్తూ ఎన్నో కుటుంబాల్లో వెలుగులు నింపుతున్నారు శంకర్ రెడ్డి. వారి ద్వారా కర్మాగారంలోకి అడుగు పెట్టిన ఎందరో యువత నేడు పర్మినెంట్ ఉద్యోగులై వారి కుటుంబాన్ని తలచుకుంటూ బ్రతుకుతున్నారనేది. యదార్థం. మరోపక్క రోటరీక్లబ్ 3150-2023-24 డిస్ట్రిక్ గవర్నర్గా సేవలందించి అందులోనూ తన మార్కు పాలన అందించారు బూసిరెడ్డి శంకర్ రెడ్డి. డిస్ట్రిక్ గవర్నర్గా తెలంగాణాతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారు, విద్య, వైద్యం, మౌళిక వసతుల కల్పనకు తన వంతుగా ఎంతో మందికి సహాయం అందేలా కృషి చేశారని చెప్పవచ్చు. తన తండ్రి బూసిరెడ్డి సీతారామిరెడ్డి బూర్గంపహాడ్ సర్పంచ్గా, వ్యవసాయ అభివృద్ధి బ్యాంక్ చైర్మన్ గా, బూర్గంపహాడ్ మార్కెట్ కమిటీ అధ్యక్షులుగా పేద ప్రజలకు, రైతులకు సుదీర్ఘ కాలం సేవలందించారంటే వారి కుటుంబానికి ఆ ప్రాంతంలో ఎంత పేరుందో చెప్పవచ్చు. తండ్రి బాటలోనే కాంగ్రెస్ పార్టీలో వివిధ హెరీదాల్లో సేవలందించిన బూసిరెడ్డి శంకర్ రెడ్డిని నాటి దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి బూర్గంపహాడ్లో పర్యటించిన సమయంలో ప్రొటోకాల్ పక్కనబెట్టి సైతం తన పక్కన కూర్చోబెట్టుకున్నారంటే శంకర్ రెడ్డి బలం, ఆ ప్రాంతంలో తనకున్న ప్రజాధరణ ఏమిటో అర్ధమవుతుంది. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా గాంధీపదం అధ్యక్షులుగా సేవలందిస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేశారు. ఎంతో మంది నాయకులను తయారు చేశారు. మున్ముందు రోటరీతో పాటు రాజకీయాల్లోనూ బూసిరెడ్డి శంకర్ రెడ్డి రాణించి తన సేవలందించాలని పినపాక, భద్రాచలం నియోజకవర్గాల ప్రజలు, ఆయన వద్ద పని చేసిన, చేస్తున్న యువత, కార్మికులు, అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.

# సిఎంఆర్ ఎఫ్ చెక్కులను లబ్ధిదారుల ఇళ్ల వద్దకే అందజేసిన హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి



(జనసముద్రం న్యూస్ కరీంనగర్ నవంబర్ 4)

హుజురాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి సోమవారం కమలాపూర్ మండలంలోని వివిధ గ్రామాలలో సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులు నేరుగా లబ్ధిదారుల ఇళ్ల వద్దకే అందజేయనున్నారు. పేద, నిరుపేదలకు ఆర్థిక సహాయం అందించడంలో ఆయన ధృఢమైన సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గుండేడు, కన్నూరు, భీంపల్లి, ఉప్పులపల్లి, ఉప్పల్, దేశరాజుపల్లి, కానిపర్తి, శంభునిపల్లి, కమలాపూర్, గూడూర్, అంబాల, శ్రీరాములపల్లి, మాదన్నపేట, శనిగరం, గోపాలపూర్, నేరెళ్ళ, వంగపల్లి, పంగిడిపల్లి, మర్రిపల్లి గూడెం గ్రామాల్లో చెక్కుల పంపిణీ చేసారు ప్రజల సంక్షేమం కోసం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి గారు ప్రజల ఇళ్ల వద్దకే సహాయం అందిస్తూ, వారి అభివృద్ధికి దోహదం చేస్తున్న ఈ కార్యక్రమం హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు ఎంతో మద్దతుగా ఇస్తున్నారు ఈ కార్యక్రమంలో మాజి జడ్పీటీసీ లు కళ్యాణి లక్ష్మణ్ ,నవీన్ , సింగిల్ విండో వైస్ చెర్మెన్ ఇంద్రసేనారెడ్డి ,కేడీసీసీ డైరెక్టర్ కృష్ణప్రసాద్ మాజి సర్పంచ్ లు మాజి ఎంపీటీసీలు బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల ఓట్లు కావాలి కానీ వడ్లు వద్దు

**15 రోజుల నుంచి గింజ వడ్లు కొనలేదు మద్దతు ధర బోనస్ ఇవ్వడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం - హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

**రైతుల కష్టానికి కనీసం న్యాయం చేయని రేవంత్ సర్కార్**



(జనసముద్రం న్యూస్ కరీంనగర్ నవంబర్ 4) సోమవారం రోజు కమలాపూర్ మండలంలో మార్కెట్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వడ్లను కొనుగోలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. "కేసీఆర్ హయాంలో రైతుల పంటలు మిల్లులకు చేరక ముందే సంచులు పంపించి, మిల్లులు, ట్రాన్స్పోర్ట్ ఏర్పాట్లు చేసి, ప్రతి గింజను కొనుగోలు చేసే చర్యలు చేపట్టారు. కానీ, రేవంత్ సర్కార్ వచ్చి నెలరోజులైనా ఇప్పటివరకు వడ్లు కొనడం లేదు," అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల ఓట్లు కావాలి కానీ వడ్లు వద్దు కోతులు, పందికొక్కులు పంటను నాశనం చేస్తుండగా, రైతులు కల్లాల కాడా కాపలా కాస్తున్నారు. "ఎన్నికల సమయంలో రైతుల మద్దతు కోరిన రేవంత్ రెడ్డి ఇప్పుడు వడ్లకు కనీస మద్దతు ధర ఇవ్వడం లేదు. ముఖ్యమంత్రిగా వడ్ల కొనుగోలుపై ఒక్కరోజైనా రివ్యూ చేపట్టారా?" అని కౌశిక్ రెడ్డి ప్రశ్నించారు. రైతుల ఓట్లు కావాలని మాత్రమే కాకుండా, వారి పంటలకు సకాలంలో మద్దతు ధర ఇవ్వడం ప్రభుత్వ బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. వడ్ల కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల ఇబ్బందులు రాష్ట్రంలో మక్కలను కొనుగోలు చేసే కేంద్రాలు లేవని, పత్తికి కనీస మద్దతు ధర కూడా అందడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "7,521 రూపాయలకు కొనుగోలు చేయాల్సిన పత్తిని రైతులు కేవలం 5000 రూపాయలకు అమ్ముకుంటున్నారు. పత్తికి మద్దతు ధర లేకపోవడం, మక్కలకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం రైతులను తీవ్ర కష్టాల్లోకి నెట్టింది," అని కౌశిక్ రెడ్డి అన్నారు. కేసీఆర్ రైతులకు నిజమైన సేవకుడు కరోనా సమయంలో కూడా కేసీఆర్ ప్రభుత్వం రైతుబంధు అందించిన విషయాన్ని గుర్తుచేసి, "కేసీఆర్ రైతుల కోసం ఎమ్మెల్యేలు, మంత్రుల జీతాలు ఆపారు కానీ, రైతుబంధు ఆపలేదు. 10 సంవత్సరాల పాలనలో 11 సార్లు రైతులకు రూ. 72,815 కోట్ల రైతుబంధు అందించారు," అని అన్నారు. కౌశిక్ రెడ్డి, "రైతులకు గన్ని బ్యాగులు, టార్పాలిన్ కవర్లు వంటి చిన్న సహాయం కూడా చేయడానికి రేవంత్ రెడ్డికి సరైన తెలివి లేదా?" అని ప్రశ్నించారు. డిమాండ్లు రాజకీయ నేతలు రైతుల పట్ల తమ బాధ్యతను మరచిపోవడం సరికాదని, రైతుల పక్షాన నిలబడి తక్షణమే స్పందించాలని కోరారు. "వడ్ల కొనుగోలు కేంద్రాల్లోకి వెళ్లి వడ్ల కొనుగోలు చేయాలని, రైతులకు కనీస మద్దతు ధరతో పాటు 500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. లేకపోతే, బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహించి, ప్రభుత్వాన్ని నిలదీస్తాం," అని కౌశిక్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజి జడ్పీటీసీ సభ్యులు కళ్యాణి లక్ష్మణ్, నవీన్, సింగిల్ విండో వైస్ చెర్మెన్ ఇంద్రసేనారెడ్డి, కేడీసీసీ డైరెక్టర్ కృష్ణప్రసాద్, కమలాపూర్ మాజీ సర్పంచ్ తిరుపతి రెడ్డి, కమలాపూర్ మాజీ ఎంపీటీసీలు అశోక్ మెండు, రమేష్ మాట్లా, వెంకటేశ్వర్లు, కమలాపూర్ మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, మరియు ఇతర గ్రామాల మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీ లు టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంక్షేమ హాస్టళ్లకు నూతన భావనలు నిర్మించాలి

**కొన్ని ఏళ్లుగా అద్దె భవనాల్లోనే బోధనలు**

**నూతన భవనాలు నిర్మించాలని ఏఐఎస్ఎఫ్ డిమాండ్**

**జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేత**



జన సముద్రం న్యూస్ కరీంనగర్ నవంబర్ 4

జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ బీసీ హాస్టల్, బాలికల హాస్టల్స్ నూతన భవనాలు నిర్మించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కి వినతిపత్రం అదజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రామారపు వెంకటేష్, మచ్చ రమేష్ లు మాట్లాడుతూ సంక్షేమ హాస్టళ్లకు పక్క భావనలు లేకపోవడం వల్ల అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని దీని వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. మరియు హాస్టల్లో మౌలిక వసతులు లేకపోవడం వలన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని సంక్షేమ హాస్టళ్లల్లో చదివే విద్యార్థులంతా నిరుపేద కుటుంబలకు చెందినవారని వారు చదువులకు దూరమయ్యే అవకాశం ఉందని చలి కాలం ప్రారంభమైంది విద్యార్తులకు అందించాల్సిన దుప్పట్లు వంటి సామాగ్రిని తక్షణమే అందించాలని కోరారు. వెంటనే మంత్రి కలెక్టర్ జిల్లా వ్యాప్తంగా ఉన్న సంక్షేమ బీసీ ఎస్సీ బాలుర మరియు బాలికల హాస్టల్లను సమీక్ష నిర్వహించి హాస్టళ్లకు నూతన భావనలు నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షకార్యదర్శులు మామిడిపల్లి హేమంత్, కేశబోయిన రాము యాదవ్ పాల్గొన్నారు.

# దక్షిణేశ్వర స్వామి దేవాలయంలో అన్నదానం



జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:

భువనగిరి పట్టణంలో 24 వార్డులో శ్రీశ్రీశ్రీ దక్షిణేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక తొలి సోమవారం సందర్భంగా స్వామివారికి పంచామృతాలతో అభిషేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రత్యేకంగా అన్న పూజా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది భక్తులు కార్తీక సోమవారం సందర్భంగా అన్న పూజ అలంకారంతో ఉన్న దక్షిణేశ్వర స్వామిని దర్శించి జరిగినా అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు ఆలయ కమిటీ చైర్మన్ రత్నాపురం శ్రీశైలం మాట్లాడుతూ కార్తీక మాసంలో ప్రత్యేకమైన పూజా కార్యక్రమాలు భక్తులు అధిక సంఖ్యలో పాలుగొనాలని ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు సాయంత్రం ఆరు గంటల 35 నిమిషాలకు ఆకాశ దీపాన్ని వెలిగించడం జరుగుతుంది సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు ప్రతి సోమవారం అన్నదాన కార్యక్రమం మహా లింగార్చన 6:35 బ్రాహ్మణునిచే కార్తీక పురాణం చెప్పడం జరుగుతుంది కార్తీక మాసంలో శివరాధన ప్రతి సోమవారం రాత్రిపూట భజన కార్యక్రమాలు కార్తీక మాసంలో ఆలయంలో అనేక పూజా కార్యక్రమాలు ఆలయ కమిటీ చైర్మన్ మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో అర్చకులు ఎర్రగుంట గోవర్ధన్ రత్నాపురం మహేష్ సోమిగారి బాలు గారు బోనబోయిన బాలరాజు పూస సాగర్ గలమరియు భక్తులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు



## కుల గణనలో మాదిగలు అప్రమత్తతో ఉండాలి

### బర్రె జహంగీర్

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ గారికి దళిత ఐక్యవేదిక ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగింది గ్రామాలు మరియు పట్టణాల్లో కుటుంబాల వద్దకు వెళ్లి సర్వే నిర్వహించే ఎన్యూమరేటర్స్ సర్వే ఫార్మాట్లోని అన్ని కాలాలను సక్రమంగా నింపే విధంగా ముఖ్యంగా కులం పేరును అడిగి ఆయా కులాలకు సూచించిన కోడ్ ని మరియు అన్ని వివరాలు సరిగ్గా నింపే విధంగా చర్యలు తీసుకోవాలని సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని ఎన్యుమరేటర్ నింపిన సర్వే ఫార్మాట్ ని కుటుంబ సభ్యులు చూసుకునే అవకాశం సమయం ఇవ్వాలని గౌరవ జిల్లా కలెక్టర్ గారిని బర్రె జహంగీర్ భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ గారు విజ్ఞప్తి చేశారు ఈ నెల 6 నుండి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కుల ఘణనలో మాదిగలు చాలా అప్రమత్తంగా ఉండాలని సమాచారం సరిగ్గా నింపుతున్నార లేదా అనేది జాగ్రత్తగా చూడా లని అన్నారు ఈకార్యక్రమంలో బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్, దళిత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటికల దేవేందర్ మాదిగ, పట్టణ అధ్యక్షులు పడిగల ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.




## మాటేడు పాఠశాల విద్యార్థులకు టై-బెల్టుల పంపిణీ

తొర్రూర్ డివిజన్ జనసముద్రం న్యూస్ నవంబర్ – 4 మండలంలోని జెడ్పిహెచ్ఎస్ విద్యార్థులకు జీవ శాస్త్ర ఉపాధ్యాయులు శోభా బిక్షపతి సహకారంతో రూ.10 వేల విలువైన టై బెల్టులను లైన్స్ క్లబ్ ఆఫ్ కనకదుర్గ హన్మకొండ ఆధ్వర్యంలో విద్యార్థులకు పంపిణీ చేశారు. సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని జీవితంలో రాణించాలని, తల్లిదండ్రులను నిలబెట్టుకోవాలని జీవితంలో క్రమశిక్షణ ఎంతో ముఖ్యమని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కొండేటి ప్రభాకర్, లైన్స్ క్లబ్ ఆఫ్ కనకదుర్గ అధ్యక్షులు ఉమాదేవి, అడ్మినిస్ట్రేట్ సులోచన, కోశాధికారి శోభ బిక్షపతి, సభ్యులు ఎలిషా, ఉపాధ్యాయులు ప్రేమ లత, ఎల్లా గౌడ్, శ్రీధర్ రెడ్డి, సంజయ్ కుమార్, రాజు, సునీత, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.




## ధాన్యం కొనుగోలు కేంద్రాలు

## సిద్ధం చేసిన పీఏసీఎస్ అధ్యక్షులు చిన్నంశెట్టి సత్యనారాయణ

జనసముద్రం న్యూస్. అశ్వారావుపేట భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలో ఖరీఫ్ 2024 – 2025 సంవత్సరానికి గాను వరి పంటకు ప్రభుత్వం కనీస మద్దతు ధర చెల్లిస్తూ సన్న,దొడ్డు రకం వరి ధాన్యం కొనుగోలు చేయడానికి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు సిద్ధం చేసిన అశ్వారావుపేట పీఏసీఎస్ అధ్యక్షులు చిన్నం శెట్టి సత్య నారాయణ ఈ. సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అశ్వారావుపేట పరిధిలోని అశ్వారావుపేట,ఊట్లపల్లి,జమ్మిగూడెం,మద్ది కొండ, అచ్యు తాపురం లో ఈ కేంద్రాలు ఏర్పాటు చేసామని,ఏ గ్రేడ్ ధాన్యం క్వింటాళ్ల కు రూ.2320 లు కు కొనుగోలు చేస్తామని,సన్న రకం ఒక క్వింటాలు కు బోనస్ గా రూ.500 లు,అలాగే దొడ్డు రకం ధాన్యానికి రూ.2300 లు చెల్లిస్తామని,ప్రభుత్వం కల్పించే ఈ సదవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని ఎవరు అధైర్య పడకుండా వ్యవసాయం సాగు చేయాలని రైతే రాజు రైతే దేశానికి వెన్నుముక అన్న నినాదానికి అందరూ కట్టుబడి ఉండాలని రైతు లేనిదే రాజ్యం లేదని గత ప్రభుత్వాలు రైతులను నట్టేట ముంచారని అందుకే ప్రజలు తగిన గుణపాఠం చెప్పి ఇంటికి సాగనంపారని ఆయన ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సీఈఓ మానేపల్లి విజయబాబు. గిరి సత్తెనపల్లి అనిల్. తదితరులు పాల్గొన్నారు,

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన బిజెపి నాయకులు





(జనసముద్రం నుంచి కరీంనగర్ నవంబర్ 4)

హుజురాబాద్: బీజేపీ హుజూరాబాద్ పట్టణ–మండల శాఖల అధ్యక్షులు గంగిశెట్టి రాజు మరియు రాముల కొమరయ్యల ఆధ్వర్యంలో పంట కొనుగోలు కేంద్రాలను పరిశీలించి రైతులు పడుతున్న భాదని కళ్లారా వీక్షించటం జరిగింది. హుజూరాబాద్ మండలంలోని అన్ని గ్రామాల్లో రైతుల పంట కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన కొనేదిక్కు లేకుండా పోయిందని, పలు గ్రామాల్లో ఇప్పటికీ కొనుగోలు కేంద్రాలనే ప్రారంభించని దుస్థితి ఉందని బిజెపి నేతలు ఆరోపించారు. కొనుగోలు కేంద్రాల్లో వడ్ల కుప్పలను పోసుకొని రైతులు రోజుల తరబడి పంట కొనుగోలు కోసం ఎదురుచూస్తున్న దయనీయ పరిస్థితి ఉందన్నారు. ముఖ్యంగా కొనుగోలు కేంద్రాలన్నీ వడ్ల కుప్పలతో నిండిపోయి, స్థలం లేక రైతులు ఇబ్బందులు పడుతున్న.. ప్రభుత్వం కొనుగోళ్లు ప్రారంభించకపోవడం బాధాకరం అన్నారు. వాతావరణ పరిస్థితులు, పలు ప్రాంతాల్లో కురిసిన అకాల వర్షానికి రైతులు పంట కాపాడుకోవడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొనుగోళ్ల విషయంలో చేస్తున్న ప్రకటనకు ఆచరణకు పొంతన లేకుండా పోయిందన్నారు. రైతుల పంట కొనుగోళ్ళ విషయంలో ప్రభుత్వం ఎలాంటి ఆంక్షలు, కొర్రీలు పెట్టకుండా పూర్తిస్థాయిలో పంటను కొనుగోలు చేయాలని బిజెపి హుజూరాబాద్ పట్టణ శాఖ మరియు మండల శాఖ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. పంట కొనుగోళ్ల సమస్యను వెంటనే పరిష్కరించాలని, వడ్ల కొనుగోళ్లను తక్షణం ప్రారంభించాలని, అలాగే అన్ని రకాల సన్న వడ్లకు మద్దతు ధర చెల్లించి, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రూపాయలు 500 బోనస్ ఇవ్వాలని బిజెపి పట్టణ మరియు మండల పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ మేరకు తహసిల్దార్ కనుకయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ శాఖ మరియు మండల శాఖ కమిటీలు ప్రజా ప్రతినిధులు, బిజెపి జిల్లా కార్యదర్శి బింగి కరుణాకర్, సీనియర్ నాయకులు రావుల భాస్కర్ రెడ్డి, కేస్ రెడ్డి విజేందర్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి తూర్పాటి రాజు, పట్టణ కార్యదర్శి పడారి కొమురయ్య, మాజీ సర్పంచ్ ఉపాధ్యక్షులు పోతుల సంజీవ్, యాళ్ల సంజీవరెడ్డి, తిప్పపతిని రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్, తూముల శ్రీనివాస్, కోలిపాక శ్రీనివాస్, నరాల రాజశేఖర్, యువ మోర్చా మండల అధ్యక్షులు నరెడ్ల చైతన్య రెడ్డి, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు గంట సంపత్, మండల కార్యదర్శి చిదురాల శ్రీనివాస్ రెడ్డి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు సంపత్ రెడ్డి, కోలిపాక వెంకటేష్ , ఆవుల సదయ్య, కుసుమ సమ్మయ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కత్తి మీద సాములా మారిన ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక.

**కాంగ్రెస్ పార్టీ నిరుపేదలకు ఇల్లుఅని...ఎంపిక విషయంలో కార్యకర్తలకే ప్రాధాన్యత ఇవ్వబోతుందా**

**బయ్యారం మండల కాంగ్రెస్ నాయకులకు పెద్ద టాస్క్ గా మారిన ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక.**



జన సముద్రం న్యూస్ నవంబర్ 4

మహబూబాద్ జిల్లా బయ్యారం మండలంలో ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక కాంగ్రెస్ పార్టీ నాయకులకు కత్తి మీద సాములా మారనుంది ఎంపిక విషయంలో నిరుపేదలైన వారికి ఇల్లు ఇస్తామని మాట ఇచ్చిన విషయం తెలిసిందే అయినా పేదవాడు అనే విషయం వాడి నుదుటి మీద రాసి ఉంటుందా ఎలా ఎంపిక చేస్తారు. బయ్యారం మండలంలో 29 గ్రామ పంచాయతీలు ఉన్నాయి నియోజకవర్గానికి 3500 ఇండ్లు వస్తాయి మండలాలుగా విభజిస్తే ఇల్లందు టౌన్ తో పాటు ఆరు మండలాలుగా నిర్ధారిస్తారు మరి మండలాల వారిగా మండలానికి 500 కేటాయిస్తారు ఈ 500 ఇండ్లను గ్రామ పంచాయతీల వారీగా వివజిస్తే పంచాయతీ కో 17 ఇండ్లు వస్తాయి బయ్యారం గంధంపల్లి కొత్తపేట పంచాయతీలు మేజర్ పంచాయతీలు కాబట్టి పంచాయతీకి ఒక 50 సెలెక్ట్ చేసిన 5000 జనాభా దాటిన గంధంపల్లి కొత్తపేట పంచాయతీలో పేదవారికి ఎలా న్యాయం జరుగుతుంది అలాగే ఒకే కుటుంబంలో మూడు నాలుగు ఉమ్మడి ఫ్యామిలీలు కలిసి బతుకుతున్నారు వారిని ఎలా ఎంపిక చేస్తారు గ్రామపంచాయతీ రికార్డు ప్రకారం ఇల్లు లేని వారు వందలలో ఉన్నారు అందరికీ ఎలా న్యాయం చేస్తారు పేదవాడు అంటే ఎవరు ఎలా ఎంపిక చేస్తారు. నాయకులకు అనుకూలంగా తిరిగిన వారికే ఇస్తారా రేషన్ కార్డు ప్రకారం ఇస్తారా రేషన్ కార్డు ప్రకారం ఇస్తే ఈ 50 ఇండ్లను ఎంతమందికి ఇస్తారు ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులకు ముచ్చెమటలు పట్టనున్నాయి కానీ కాంగ్రెస్ పార్టీ నాయకులు మా వెంబడి తిరిగి మా పార్టీ కోసం పనిచేసిన వారికి ఇస్తామని ఎద్దేవా చేస్తున్నారు ఏది ఏమైనా ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక చాలా కష్టతరంగా మారుతుంది అందరికీ సమన్యాయం చేసే విషయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అబాస్ పాలు కానున్నారు ఇండ్ల ఎంపిక విషయంలో కొత్తగా ఎంపిక చేసిన కమిటీ సభ్యులు నిర్ణయం పరిగణలోకి తీసుకుంటారా లేక ఎంపిక విషయంలో ఎమ్మెల్యే నిర్ణయంతో ఫైనల్ అవుతుందా! గతంలో బిఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అసలు నిరుపేదలైన వారికి అందలేదని బి ఆర్ఎస్ పార్టీ అనుచరులకు సంక్షేమ పథకాలు ఇచ్చారని కాంగ్రెస్ పార్టీ నాయ కులు ఎద్దేవా చేశారు మరి ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక కాంగ్రెస్ పార్టీ అనుచరులకి ఇవ్వనుందా నిజంగా ఇల్లు లేని లబ్ధిదారులను ఎంపిక చేయ నుందా ! అనేది వేచి ఉందని బయ్యారం మండల ప్రజానీకం వారి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# అమరవీరుల ఆశయ సాధనకై ఉద్యమిద్దాం




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 4

మహబూబాబాద్ పట్టణ పరిధిలోపేదల రాజ్యం కోసం సాగిన మహోతర విప్లవ పోరాటంలో అమరత్వం పొందిన అమరవీరులను స్మరించుకుంటూ నవంబర్ 1 నుండి 9 వరకు అమరవీరుల వారోత్సవాలు లో భాగంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంద) బయ్యారం మండల కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు బయ్యారం మండల కేంద్రంలోని అమరవీరుల స్తూపాలైన కాచన పెల్లి అమరవీరుల స్థూపం నైజాం రజాకార్ల చేతిలో అమరులైన బండ్లకుంట అమరవీరుల స్థూపం పై తుడుం రామయ్య స్తూపాలపై కామ్రేడ్ ఉమ్మ గాని సత్యం జక్కుల యాకయ్య పూజలు లచ్చయలు జండాలు ఎగురవేయగా ఈ కార్యక్రమం ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంద) డివిజన్ కార్యదర్శి జగ్గన్న మండల కార్యదర్శి బిల్లకంటి సూర్యం మాట్లాడుతూ భూమి కావాలని పని కావాలని ఈ దేశంలో సమ సమాజం ఏర్పాడాలని లక్ష్యంతో భారతదేశంలో సాగిన విప్లవ పోరాటంలో వందల వేలాదిమంది భరతమాత వీరపుత్రులు తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించారని అన్నారు వారి ఆశయ సాధనకై నూతన ప్రజాస్వామ్య విప్లవం ముందుకు తీసుకపోవడానికి ప్రతి ఒక్కరు ప్రతినబునాలని పిలుపునిచ్చారు అలానే దేశంలో మోడీ ప్రభుత్వం బడా బూర్జువా సామ్రాజ్యవాద ప్రయోజనాల కోసం దేశ ప్రజల సార్వభౌమత్వాన్ని దేశ సర్వ సంపదలను అప్పుల పాలు చేశారని అన్నారు దేశంలో కులం మతం భాష పేరుతో ప్రజల మధ్య చీలికలు తెచ్చి హిందూ దేశం కోసం కుట్రలు పన్నుతున్నారని అన్నారు దేశ సంపన్నులైన అంబానీ అధానీ లాంటి బడా కార్పొరేట్ సంస్థలకు అప్పచెప్పుతూ ప్రజలను పేదరికం నిరుద్యోగం ఆకలి చావులు వలసలకు ప్రజలు భలే పోయే విధంగా ప్రయత్నిస్తున్నారని అన్నారు ఫాసిజానికి వ్యతిరేకంగా ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలని అన్నారు రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఆరు గ్యారెంటీల్ని గాలికి వదిలి ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు ప్రజలకు ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని ఈ ప్రభుత్వాలను డిమాండ్ చేశారు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపఐఎంఎల్ మాస్ లైన్ బయ్యారం గ్రామ కమిటీ నాయకులు బత్తుల ధనంజయ గుర్రం పూర్ణ జల్లి వెంకన్న ఎస్కే జానీ ప్రభాకర్ రెడ్డి నారాయణరెడ్డి మేకపోతుల శ్రీను గణేష్ తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు అభినందనలతో బిళ్ళ కంటి సూర్యం సిపిఐ ఎంఎల్– మాస్ లైన్ బయ్యారం మండల కార్యదర్శి

# డాక్టర్ గుంటి పిచ్చయ్యకు ఉత్తమ న్యాయ నిర్ణేత జీవిత సాఫల్య జాతీయ సేవా పురస్కారం 2024

## డాక్టర్ గుంటి పిచ్చయ్య జీవితం కళారంగానికి అంకితం



జనసముద్రం న్యూస్ అక్టోబర్ 5 నియోజకవర్గ ఆర్సి అలవాల రవికుమార్ ప్రచురణార్థం తేదీ. 4 .11. 2024 మఠంపల్లి మండలం సూర్యాపేట జిల్లా

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవాడ గాంధీ నగర్ లో శ్రీ హనుమంతరాయ గ్రంథాలయం అక్కినేని నాగేశ్వరరావు గారి ఆడిటోరియం నందు ఐ ఎస్ ఓ అంతర్జాతీయ గుర్తింపు పొందిన సంస్థ తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ మరియు నాట్య రవళి డాన్స్ మరియు మ్యూజిక్ అకాడమీ వారి ఆధ్వర్యంలో డాక్టర్ గుంటి పిచ్చయ్యను ఉత్తమ న్యాయ నిర్ణీత జీవిత సాఫల్య జాతీయ సేవ పురస్కారాన్ని ప్రధానం చేశారు నాట్య రవళి డాన్స్ మరియు మూజిక్ అకాడమీ ద్వారా గత దశాబ్ద కాలంలో వారు నిర్వహిస్తున్నటువంటి అనేక జానపద ,చారిత్రక, పౌరాణిక ,సాంఘిక సాంస్కృతిక కార్యక్రమాలకు నిష్పక్షపాతంగా న్యాయ నిర్ణేతగా వ్యవహరించినందుకు ఈ ఉత్తమ న్యాయ నిర్ణీత జీవిత సాఫల్య జాతీయ సేవా పురస్కారము 2024ను ప్రధానం చేశారు గజమాల, జ్ఞాపిక, మెడల్ శాలువాతో ఘనంగా సత్కరించారు డాక్టర్ గుంటి పిచ్చయ్య కళా రంగ సేవలను సామాజిక సేవలను పలువురు అతిథులు అభినందించారు ఈ కార్యక్రమంలో తెలుగు కళా రత్నాలు జాతి అధ్యక్షులు డాక్టర్ మాడుగుల రత్నకుమారి ప్రధాన కార్యదర్శి యు వి రత్నం అదనపు సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ మురళీకృష్ణ ఎస్ ఆర్ ఎస్ ప్రసాద్ ప్రముఖ పౌరాణిక దర్శకులు ఏసుబాబు పలువురు కళాకారులు సామాజికవేత్తలు తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ గుంటి పిచ్చయ్య ఈ జాతీయ పురస్కారం స్వీకరించిన సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన హోప్ స్వచ్ఛంద సేవా సమితి మరియు సింధు ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి సామాజిక కార్యకర్త దైద వెంకన్న అనిత నీరుడు విజయ్ మునగలేటి వీరబాబు పుట్టల మల్లేష్ శ్రీలక్ష్మి తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# ఎల్కతుర్తి మండలం లో తెలుగుదేశం పార్టీ కి పూర్వ వైభవం తీసుకొస్తాం

**హుస్నాబాద్ నియోజకవర్గంలో ఆన్లైన్ సభ్యత్వం ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ అధ్యక్షులు,బక్కని నర్సింహులు వారి చేతుల మీదుగా సభ్యత్వం తీసుకొన్న సోరుపాక రాజు, మహ్మద్ నసూర్**

**ప్రమాద బీమా రెండు లక్షల నుండి ఐదు లక్షలకు పెంపు**

**మట్టి ఖర్చుల క్రింద తక్షణ సహాయం పది వేయిలు**

**రాష్ట్ర మాజీ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి సోరుపాక రాజు,ఎల్కతుర్తి మండల మాజీ అధ్యక్షులు మహ్మద్ నసూర్ వెల్లడి**



జనసముద్రం న్యూస్ హుస్నాబాద్ నవంబర్ 4: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు టిడిపి పార్టీ మేనిఫెస్టో నియమావళి ప్రకారము రెండు సంవత్సరాల ఒక్కసారి.సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా 26-10-2024 అమరావతి లో 2024- 2026 సంవత్సరాలవరకు తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకొని రెండు రాష్ట్రాలలో ఆంధ్ర తెలంగాణ సభ్యత్వం నమోదు కార్యక్రమం ఆన్లైన్ డిజిటల్ ద్వారా ప్రారంభించారు.ఈసందర్బంగా రాష్ట్ర ఎస్సీ సెల్ మాజీ అధికార ప్రతినిధి సోరుపాక రాజు మాట్లాడుతూ ఎల్కతుర్తి మండలంలోని అన్ని గ్రామాలలోని కార్యకర్తలు స్వచ్ఛందంగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకోవడానికి ముందుకు రావాలని రెండు సంవత్సరాలకు 100/- రూపాయలు మాత్రమే చెల్లించి టీడీపీ సభ్యత్వం తీసుకోవాలని అన్నారు. ప్రమాదవశాత్తు మరణిస్తే తక్షణమే భీమా క్రింద ఐదురూపాయలు,మట్టి ఖర్చుల కింద పదివేల ఇస్తారని తప్పకుండా అందరం టిడిపి సభ్యత్వం తీసుకొని పార్టీని ఆశీర్వదించి ఆదరించాలని కొరినారు.ఈకార్యక్రమంలో ఎల్కతుర్తి మాజీ మండల అధ్యక్షులు మహ్మద్ నసూర్,సీనియర్ నాయకులు పచ్చిమట్ల మహేందర్,కొమ్మాకుల శ్రీనివాస్, గజ్జి సారంగపాణి పాల్గొన్నారు



## యు ఎస్ ఎఫ్ ఐ విద్యార్థి సంఘం

## జాతీయ మహాసభలు విజయవంతం చేయాలి-: జన్నారం

జన్నారం రిపోర్టర్ జన సముద్రం న్యూస్ అక్టోబర్ 4

ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం జాతీయ మహాసభలను విద్యార్థులు విజయవంతం చేయాలని ఆ సంఘం మంచిర్యాల జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి కోరారు. సోమవారం మధ్యాహ్నం జన్నారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆ విద్యార్థి సంఘం నాయకులు విద్యార్థులతో కలిసి ఆయన జాతీయ మహాసభల పోస్టర్లను విడుదల చేశారు. ఏపీలోని విజయవాడలో డిసెంబర్ 14, 15తేదీలలో జాతీయ మహాసభలు జరగనున్నాయని, ఆ మహాసభలకు అందరూ రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులుపాల్గొన్నారు.

# బోనకల్ బ్రాంచ్ కెనాల్ కు మరమ్మత్తులు తక్షణమే చేపట్టాలి.

## -రైతులు, పలు రాజకీయ పార్టీ నాయకులు.



బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రము న్యూస్, సోమవారము నవంబర్ 4:- బోనకల్ బ్రాంచ్ కెనాల్ కు మరమ్మత్తులు తక్షణమే చేపట్టాలని రైతులు, పలు రాజకీయ పార్టీ నాయకులు మండల కేంద్రంలోని ఎన్ఎస్పి కార్యాలయం వద్ద నిరసన కార్యాక్రమాన్ని సోమవారం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, కాంగ్రెస్ మైనార్టీసెల్ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ జానీమియా, సిపిఎం గ్రామ నాయకులు దూబ శ్రీనివాసరావు, టిఆర్ఎస్ గ్రామ నాయకులు దొప్ప ప్రసాద్ లు మాట్లాడుతూ.. ముష్టికుంట్ల సమీపం లోని బ్రాంచ్ కెనాల్ పై ఉన్న డ్రాప్ ను మూడవ లైను పనుల సౌకర్యార్థం రైల్వే అధికారులు, కాంట్రాక్టర్లు రైతులను, ఎన్ఎస్పీ అధికారులను సంప్రదించకుండా ఇష్టారాజ్యంగా కూలగొట్టారని ఆరోపించారు. ఇప్పటికే ముష్టికుంట్ల, నాగులవంచ, రామాపురం గ్రామాల వ్యవసాయ భూములలో మొక్కజోన్న సాగుకు రైతులు సన్నద్ధమయ్యారన్నారు. కెనాల్ డ్రాప్ ద్వారా 800 ఎకరాల భూమి సాగు ఆధారపడి ఉందని, నీరు అందకపోతే 500 మంది రైతులు నష్టపోతారన్నారు. ఎన్ఎస్పీ అధికారులకు గతంలో వినతి పత్రాన్ని అందజేసి సమస్యను పరిష్కారించాలని కోరామని, సంవత్సరం అవుతున్నా నేటికి సమస్య పరిష్కారం కాలేదనిఆవేదన వ్యక్తం చేశారు. సమస్య పరిష్కరించాలని అనేక సార్లు ఎన్ఎస్పీకార్యాలయం చుట్టూ తిరిగామని, రైల్వే అధికారులు, కాంట్రాక్టర్లు డ్రాప్ ను తొలగించారు కావునా ఆ సమస్య వారే పరిష్కరించాలని, ఎన్ఎస్పీ అధికారులు నిర్లక్ష్యపు నమాధానం చెపుతున్నారని అన్నారు. దీంతో రైతువేదికలోని ప్రజావాణికార్యక్రమంలో సమస్యను పరిష్కరించాలని బైఠాయించి నిరసన తెలిపామని రైతులు, నాయకులు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని లేనియెడల రైతు సంఘాలు, రాజకీయ పార్టీలతో పెద్ద ఎత్తున రైతులను సమీకరించి పోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్, కాంగ్రెస్ మండల నాయకులు షేక్ ముస్తాఫా, సిపిఎం నాయకులు షేక్ ఖాసీం, కాంగ్రెస్ యూత్ నాయకులు షేక్ చాంద్ పాషా, రైతులు బంధం వెంకన్న, షేక్ ముస్తాఫా, దారగాని రామారావు, పర్సగాని గోవర్ధన్, జానపాటి నాగేశ్వరరావు, గుద అదినారాయణ, బంధం వేణు, తూటుపల్లి రాధాకృష్ణ, దౌప్ప ఉమామహేశ్వరరావు, షేక్ అబ్దుల్, మునాఖ్ తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన

## బిజెపి రాష్ట్ర నాయకులు రితీష్ రాథోడ్

ఖానాపూర్ నియోజకవర్గం, నవంబర్ 4, (జన సముద్రం న్యూస్):- ఖానాపూర్ నియోజకవర్గం, జన్నారం మండలంలోని కొమ్ముగూడ గ్రామానికి చెందిన భూఖ్య శంకర్ నాయక్ ఇటీవల మరణించిన విషయమై, బిజెపి రాష్ట్ర నాయకులు రితీష్ రాథోడ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అకాల మరణానికి చింతిస్తూ వారి కుటుంబ సభ్యులను మనోధైర్యం కల్పించారు. ఆ కుటుంబానికి అండగా ఉంటూ సహకారం అందిస్తామని జన్నారం బిజెపి పార్టీ నాయకుల ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఎస్టి మోర్చా అధ్యక్షుడు బద్రి నాయక్, జన్నారం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, బాదిత కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన బీపీ నాయక్

**– ఆర్థిక సహాయాన్ని అందజేస్తూ, నష్టపోయిన కుటుంబాలకు నాయక్ భరోసా ను కల్పించారు.**



బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా,జనసముద్రము న్యూస్, నవంబర్ 4: మండల కేంద్రంలోని చిరునోముల గ్రామవాసి నిమ్మ తోట వసంతరావు ఆదివారం ఉదయం తీవ్ర అనారోగ్యంతో మరణించారన్న వార్త తెలుసుకొని అతని పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ యువ నాయకులు బీపీ నాయక్. అనంతరం వసంతరావు కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. మనోధైర్యంతో ఉండాలని, ఆడపిల్ల చదువును కొనసాగించాలని, వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని భరోసానిచ్చారు. అనంతరం ఇటీవల గుండెపోటుతో అకాల మరణం చెందిన ఆటో డ్రైవర్ వేమ గురుమూర్తి కుటుంబ సభ్యులను పరామర్శించి, గురుమూర్తికి ఇద్దరు ఆడపిల్లలు, ఒక కొడుకు అందరూ చిన్నపిల్లలే అవ్వడం, ఏకైక కుటుంబ పెద్ద కోల్పోవడంతో అధైర్య పడద్దని పిల్లల చదువుల్ని కొనసాగించాలని వారి చదువులకు సాయపడుతూ కృషి చేస్తామని తనవంతుగా 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని గురుమూర్తి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మూలకాలపు రవి, రాజేష్,సాయి గోపి రఘు తదితరులు పాల్గొన్నారు. స్థానిక మండల కేంద్రంలో ఇటీవల ప్రమాదవశాస్తూ జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి తన కాలును కోల్పోయిన చింతల పండు కుటుంబాన్ని యువనేత బీపీ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాలి దుర్గారావు లు పరామర్శించారు. పండు పాక్షికంగా అంగవైకల్యం చెందినప్పటికీ మనో ధైర్యాన్ని కోల్పోవద్దని త్వరగా కోలుకొని నిర్భయంగా జీవితాన్ని కొనసాగించాలని కోరుతూ తనవంతుగా 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకుల చేతుల మీదుగా అందజేశారు. బీపీ నాయక్ వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాలి శ్రీనివాసరావు, అవేటి చక్రధర్, గాలి రాముడు, గుగులోత్ వేణు, గుగులోత్ వెంకటేశ్వర్లు, చింతల శ్రీను, మరీదు శ్రీకాంత్, సుమన్, గుగులోత్ గోపి, ఉపేందర్, బాణోత్ గోపి, తరుణ్, గోపి మరియు తదితరులు పాల్గొన్నారు.



## ఉమ్మడి నల్గొండ జిల్లామహాసభ,కు

## బయలుదేరిన మునగాల మండల ఎమ్మార్పీఎస్ నాయకులు

మునగాల జనసముద్రం న్యూస్ నవంబర్: 4 తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని నిండు అసెంబ్లీలో మాట్లాడి నేడు ఉద్యోగాల భర్తీ తో పాటు గ్రూప్ వన్ ఎగ్జామ్స్ మరియు ఇతర నోటిఫికేషన్ లను జారీ చేస్తూ కమిటీల పేరుతో కాలయాపన చేస్తూ మాదిగ,ఉపకులాల విద్యార్థి,నిరుద్యోగ యువతను మోసం చేయడాన్ని ఖండిస్తూనల్లగొండ జిల్లా కేంద్రంలో(జే.బీ.ఎస్.) గార్డెన్ లో ముఖ్య అతిధులుగా మహాజన నేత మందకృష్ణ మాదిగ విచ్చేస్తున్న ఉమ్మడి జిల్లా సదస్సు కార్యక్రమానికి మునగాల మండల పరిధి నుండి పెద్ద ఎత్తున బయలుదేరిన,ఎం.ఎస్.పి. జిల్లాప్రధానకార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ, ఎం.ఎస్.పి మునగాల మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీను మాదిగ,విజయరాఘుపురంగ్రామశాఖఅధ్యక్షులు కొత్తపల్లి వెంకటేశ్వర్లు మాదిగ, ఉపాధ్యక్షులు సోమపంగు వినోద్, ప్రధానకార్యదర్శి రెమిడాల రాజేష్, ప్రచారకార్యదర్శి రెమిడాల రవితేజ, కత్తి వేణు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రెమిడాల లింగయ్య, కత్తి కోటయ్య, బరాఖాత్ గూడెం, గ్రామ శాఖఅధ్యక్షులు గుడిపాటి కనకయ్య మాదిగ,ఆకుపాముల ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖనాయకులు తాళ్లపాక వీరబాబు,తదితరులు వెళ్ళినారు

## పోన్కల్ సర్పంచ్

## అభ్యర్థి పోటీలో పోతు విజయ శంకర్-: జన్నారం



జన్నారం రిపోర్టర్ జన సముద్రం న్యూస్ అక్టోబర్ 4

మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని పోన్కల్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా తాను పోటీలో ఉన్నానని జన్నారం పట్టణానికి చెందిన సామాజిక సేవకురాలు పోతు విజయశంకర్ తెలిపారు. సోమవారం సాయంత్రం ఆమె మీడియాతో మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, అయితే రాజకీయ రంగంలో చాలా తక్కువగా మహిళా ప్రజాప్రతినిధులుగా ఉన్నారన్నారు. పోన్కల్ గ్రామాన్ని అభివృద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు. గతంలో నిరుపేదల కోసం సామాజిక సేవా కార్యక్రమాలు చేసిన అనుభవం తనకు ఉందన్నారు. అలాగే ప్రజల మనిషిగా తాను పనిచేశానని ఆమె వెల్లడించారు. గ్రామాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఉన్న తనను ప్రజలు ఆశీర్వదించి గ్రామ సర్పంచ్ గా గెలిపించాలని ఆమె కోరారు. అందరికీ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె వివరించారు.



## తీన్మార్ మల్లన్న ను

## మర్యాదపూర్వకంగా కలిసిన జన్నారం బీసీ అధ్యక్షుడు గూడ అశోక్

ఖానాపూర్ నియోజకవర్గం, నవంబర్ 4, (జన సముద్రం న్యూస్) జన్నారం:- తీన్మార్ మల్లన్న ను మర్యాదపూర్వకంగా సోమవారం జన్నారం మండల బిసి సంఘం అధ్యక్షుడు గూడా అశోక్ కలిశారు. మిర్యాలగూడలో జరిగిన బీసీ గర్జన బహిరంగ సభకు మూడు రోజులు ముందుగా నవంబర్ 1న జన్నారం మండలం బీసీ సంఘం అధ్యక్షుడు గూడ అశోక్, ఐదుగురు నిన్న జరిగిన సభ కార్యక్రమం అనంతరం సోమవారం హైదరాబాద్ తీన్మార్ మల్లన్న కార్యాలయంలో బీసీ సంఘం నాయకులు కలిసి ఫోటో దిగారు. బీసీ ఉద్యమం పట్ల గూడ అశోక్ ఉన్న ఉత్సాహానికి బీసి కులాల ఉద్యమ పోరాట సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా తరపున అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు. యువతరం ముందుకు వచ్చి బీసీ ఉద్యమంలో చురుగ్గా పాల్గొనాలని మల్లన్న అన్నారు. బీసీ కులాల వారు ఏకతాటి పైకి వచ్చి ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలు సిద్ధం చేసిన

## పీఏసీఎస్ అద్యక్షులు చిన్నంశెట్టి సత్యనారాయణ

జనసముద్రం న్యూస్. అశ్వారావుపేట భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలో ఖరీఫ్ 2024 - 2025 సంవత్సరానికి గాను వరి పంటకు ప్రభుత్వం కనీస మద్దతు ధర చెల్లిస్తూ సన్న,దొడ్డు రకం వరి ధాన్యం కొనుగోలు చేయడానికి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు సిద్ధం చేసిన అశ్వారావుపేట పీఏసీఎస్ అద్యక్షులు చిన్నం శెట్టి సత్య నారాయణ ఈ. సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రాధమిక వ్యవసాయ పరపతి సం ఘం అశ్వారావుపేట పరిధిలోని అశ్వారావుపేట,ఊట్లపల్లి,జమ్మిగూడెం,మద్ది కొండ, అచ్యుతా పురం లో ఈ కేంద్రాలు ఏర్పాటు చేసామని,ఏ గ్రేడ్ ధాన్యం క్వింటాళ్ల కు రూ.2320 లు కు కొనుగోలు చేస్తామని,సన్న రకం ఒక క్వింటాలు కు బోనస్ గా రూ.500 లు,అలాగే దొడ్డు రకం ధాన్యానికి రూ.2300 లు చెల్లిస్తామని,ప్రభుత్వం కల్పించే ఈ సదవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని ఎవరు అధైర్య పడకుండా వ్యవసాయం సాగు చేయాలని రైతే రాజు రైతే దేశానికి వెన్నుముక అన్న నినాదానికి అందరూ కట్టుబడి ఉండాలని రైతు లేనిదే రాజ్యం లేదని గత ప్రభుత్వాలు రైతులను నట్టేట ముంచారని అందుకే ప్రజలు తగిన గుణపాఠం చెప్పి ఇంటికి సాగనంపారని ఆయన ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సీఈఓ మానేపల్లి విజయబాబు. గిరి సత్తెనపల్లి అనిల్. తదితరులు పాల్గొన్నారు,



## తెలంగాణ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎన్నికైన అక్షర ని

## సన్మానించిన చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

జనసముద్రం న్యూస్ నవంబర్ 4

పరిగి నియోజకవర్గం చౌడాపూర్ మండల కేంద్రంలోని చౌడాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న 10 వ తరగతి విద్యార్థిని అక్షర కబడ్డీలో పోటీలలో తెలంగాణ రాష్ట్ర స్థాయిలో నిర్వహించే కబ్బడి పోటీలకు ఎన్నికైనందుకు, ఈ రోజు చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్షర ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాగ్యవతి మేడం గారిని పిఈటీ గారిని ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అశోక్ కుమార్,పాఠశాల చైర్మన్ అలవెలు .సలీమ్.వెంకటేష్.రాము,రాజు,మణికంఠ,గోపాల్, బాల్ రాజ్,ప్రభు,ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ రైతన్న నడ్డివిరిచి గాల్లో విహరిస్తున్న మోసకారి కాంగ్రెస్

## నాడు గింజగింజకు కేసీఆర్ హామీ - నేడు గడియగడియ గండమే

జనసముద్రం.ప్రతినిధి పి శ్రీనివాస్: ఆమనగల్లు పట్టణంలో మాజీ జెడ్పిటిసి అనురాధ పత్య నాయక్ స్థానిక బిఆర్ఎస్ నాయకులు, రైతులతో కలిసి మార్కెట్ యార్డు ఆవరణలో వరి పంటకు, పత్తికి మద్దతు ధర ఇచ్చి రైతులను ఆదుకోవాలని నిరసన వ్యక్తం చేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధాన్యం కొంటే 500 బోనస్ – అసలు కొనకుంటే అంతా భోగస్..రుణమాఫీ లేదు – రైతు బంధు లేదు – రైతు భీమా లేదు – చివరకు పంట కొనుగోళ్లు లేవు అసలేమీ లేవు ఈ అసమర్థపు సన్నాసి పాలనలో అని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోగ్యారంటీలు మర్చిపోయి తెలంగాణ ప్రజలను మభ్యపెడుతుందని అనురాధపత్య నాయక్ వ్యాఖ్యానించారు...కార్యక్రమంలో మాడుగుల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు లాలయ్య గౌడ్, సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమేష్ నాయక్, యూత్ వింగ్ అధ్యక్షుడు దేరంగుల వెంకటేష్, మున్సిపాలిటీ కార్యదర్శి వడ్డేమోని శివకుమార్, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ లండం యాదయ్య, కొమ్ము ప్రసాద్,గణేష్,మద్దూరి ఆనంద్, మహేష్ నేత, గణేష్ నాయక్, మహేష్ తదితరులు పాల్గొన్నారు



## ఎస్సీ ఎస్టీ మానిటరింగ్" సాకే

## గోవిందు కు జనసేనపార్టీ నాయకులు ఘనంగా సన్మానం

జనసముద్రం న్యూస్ నవంబర్ 04 ( పామిడి )

పామిడి పట్టణంలో ఉన్నటువంటి జనసేన పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో రెవెన్యూ డివిజన్ ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడైన సాకే గోవింద్ కి శాలువా కప్పి పూలమాలలతో సత్కరించి, పెద్ద ఎత్తున, గ్రామీణ ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లు, మరియు జనసేన పార్టీ కార్యకర్తలు, నాయకులు ఘనంగా సన్మానించారు. అదేవిధంగా రెవిన్యూ డివిజనల్ కి వచ్చిన ఎస్సీ, ఎస్టీ ,బీసీ, సమస్యలపై ముందుండి వారి సమస్యలను పరిష్కరించే విధంగా కోరడం జరిగినది, భూములు లేని ఎస్సీ,ఎస్టీలకు పంపిణీ చేసే విధంగా అదేవిధంగా వారికి ఎలాంటి సమస్యలు రాకుండా చూసుకోవాలని జనసేన పార్టీ నాయకులు కోరడం జరిగినది. ఈ కార్యక్రమం లో జనసేన నాయకులు, జనసేన ప్రధాన కార్యదర్శి షేక్షావలి, జనసేన సీనియర్ కార్యకర్తలు నక్కల రామాంజినేయులు, సూర్యనారాయణ, నక్కల వీర ప్రతాప్, నక్కల నవీన్, ఇల్లూరి సురేష్, రవితేజ , రాజు, రవి, పామిడి మండలానికి, సంబంధించిన ఫీల్డ్ అసిస్టెంట్లు,మరియు బిజెపి నాయకురాలు, లక్ష్మీ దేవి, మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు,నీలూరు ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్, గజరాంపల్లి ఎంపీటీసీ దివాకర్ ,రాజు, ఎదురు సుంకప్ప, ఓబులేసు, నారాయణ ,బాలు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## కార్తీక సోమవారం సందర్భంగా తేతలి సుబ్బారెడ్డి శ్రీమతి సత్యశ్రీలక్ష్మి

## దంపతులు చేతులు మీదుగా స్వాములు కి అన్నదానం

జనసముద్రం న్యూస్: బిక్కవోలు,నవంబర్:04 తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో శ్రీ అయ్యప్పస్వామి ఆలయం లో గత 15 సంవత్సరాలు గా కార్తీకమాసం లో మాలధారణ చేసిన స్వాములుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుంది..10వరోజు మాలధారణ చేసిన స్వాములు కి కార్తీక సోమ వారం సందర్భంగా తేతలి సుబ్బారెడ్డి శ్రీమతి సత్యశ్రీలక్ష్మి దంపతులు భిక్ష మరియు వడి ఏర్పాటు చేశారు. ఈ అన్నదానం కార్యక్రమంలో సుమారు గా 120 మంది స్వాములు మరి యు సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సబ్బేళ్ల రామారెడ్డి (గురుస్వామి)మాట్లాడుతు ఈ అన్నదాతలు కు ఆ అయ్యప్పస్వామి వారి కరుణ కటా క్షాలు ఎల్లవేళలా ఉండాలని వారికి వారి కుటుంబ సభ్యులు కి ధన్యవాదాలు తెలియ జేశారు అలాగే శ్రీ అయ్యప్పస్వామి వారి నూతన ఆలయం నిర్మాణం లో ఉంది భక్తులు కమిటీ వారికి సహాయ సహకారాలు అందించి ఆలయ అభివృద్ధి కి సహకరించాలి అని కోరారు....



## అగలి ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయురాలికి ఉత్తమ అవార్డు

అగలి మండల ప్రతినిధి, జనసముద్రం దినపత్రిక, నవంబర్ 4 అగలి మండలంలో ఉన్న ఆదర్శ పాఠశాల ఎందు ఒకేషనల్ ట్రైనర్ బ్యూటీ అండ్ వెల్నెస్ పనిచేస్తున్న ఆర్ నాగరత్నమ్మ కు ఉత్తమ అవార్డు వచ్చింది. బెస్ట్ వోకేషనల్ ట్రైనర్ గా గుర్తించారు. ఒకేషనల్ కోఆర్డి నేటర్ కృష్ణ చైతన్య, చంద్రబాబు నాయుడు, ప్రిన్సిపాల్ జాఫర్ మరియు ఆదర్శ పాఠశాల సిబ్బంది చేతుల మీదుగా అవార్డు ప్రధానం చేసి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. మరియు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ జాఫర్ మాట్లాడుతూ ఉత్తమ అవార్డు వచ్చినందుకు నాగరత్నమ్మకు అభినందించారు.

## కూటమి ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి

లక్కిరెడ్డి పల్లి రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ నవంబర్ 4 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతు సంఘం పిలుపుమేరకు ఈరోజు అన్నమయ్య జిల్లాలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగమల రంగారెడ్డి మండలంలో రామాపురం మండలంలో మూడు సచివాలయాలు లక్కిరెడ్డిపల్లి మండలంలో రెండు సచివాలయాలు లో పని చేస్తున్నటువంటి వీఆర్వోలు మరియు పంచాయతీ సెక్రెటరీ లకు వినతి పత్రం సమర్పించడం జరిగింది. కుటమి ప్రభుత్వం ఇచ్చినటువంటి సూపర్ సెక్స్ పథకాలలో ఖరీఫ్ సీజన్లో రైతుకు అన్నదాత సుఖీభవ కింద 20,000 చొప్పున ప్రకటించడం జరిగింది. అదేవిధంగా కరువుతో నష్టపోతున్న రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని రబీ సీజన్ కు తగ్గ విత్తనాలు గాని ఎరువులు గాని మంజూరు చేయాలని నష్టపోయిన రైతులకు ఇన్పుట్ సబ్సిడీ ఇన్సూరెన్స్ ఇచ్చి కాపాడాలని అదేవిధంగా రైతుకు ఇచ్చిన క్రాఫ్ లోన్లు రద్దు చేయాలని వెంటనే రైతులకు రుణము మంజూరు చేయాలని అదేవిధంగా కౌలు రైతులకు కూడా ఎటువంటి షూరిటీ లేకుండా రైతులకు మరియు కౌలు రైతులకు అవకాశాలు కల్పించాలని రాష్ట్ర పిలుపుమేరకు నవంబర్ 4వ తేదీన అన్ని సచివాలయాల్లో ఈ వినతి పత్రం సమర్పించాలని 11వ తేదీన మండల తాసిల్దార్ కు వినతి పత్రం సమర్పించాలని అదేవిధంగా 20వ తేదీ రోజు కలెక్టర్లకు వినతి పత్రాలు ఇవ్వాలని రాష్ట్ర సంఘం సూచించింది ఈ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జలాల్లో కూడా చేయాలని రాష్ట్ర పిలుపుమేరకు ఈరోజు



అన్ని సచివాలయం తిరిగి సమర్పించామని కూటమి ప్రభుత్వాన్ని మేము ఒక్కటే కోరుతున్నాం గత ప్రభుత్వంలో రైతుల ఎంతోమంది ఆత్మహత్యలు బలైనారు కుటమి ప్రభుత్వం మీరు కూడా అదే విధంగా రైతుపై చిన్నచూపు చూస్తే రైతులు ఎంతో నష్టపోతారు అడుక్కోవాలంటే చేతగాని రైతులై అవమానాలకు భరించలేక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వస్తాది ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొవాలని ప్రభుత్వానికి మరోసారి తెలియజేస్తున్నాము ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాజారెడ్డి రంగారెడ్డి షబీర్ మహబూబ్ బాషా మరి కొంతమంది రైతులు పాల్గొన్నారు

# ప్రజల సమస్యల పరిష్కారంలో నాణ్యతే ప్రామాణికం

### జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

రాయచోటి అన్నమయ్య కలెక్టరేట్ నవంబరు 4: ప్రజల సమస్యల పరిష్కారంలో నాణ్యతే ప్రామాణికం కావాలి. అర్జీదారుల సమస్యలను అత్యంత నాణ్యతగా పరిష్కరించినప్పుడే ప్రజలకు మనపై విశ్వాసం కలుగుతుందని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ హాలు నందు... ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు జేసి ఆదర్శ్ రాజేంద్రన్, డిఆర్వో కె. మధుసూదన్ రావు, ఎస్డిసి రామసుబ్బయ్య ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ.... అర్జీదారుల సమస్యలను ఎప్పటికప్పుడు వేగవంతంగా పరిష్కరించాలి. సమస్య వచ్చిన మరుసటి రోజు క్షేత్రస్థాయికి వెళ్లి విచారణ చేయాలి. అర్జీదారులతో కలిసి ఫోటో దిగాలి. సమస్యను విచారణ చేయాలి. ఏదైనా నోటీసు ఇవ్వాల్సిన అవసరం ఉంటే నోటీసు ఇచ్చి గడువు తర్వాత ఆ సమస్య తమ పరిధిలో ఉంటే తప్పనిసరిగా పరిష్కరించాలి. ఒకవేళ పై స్థాయికి వెళ్లాల్సి ఉంటే ఆ విషయాన్ని అర్జీదారుకు స్పష్టంగా వివరించి తగిన ఎండార్స్మెంట్ ఇచ్చి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఏ పరిధిలోకి ఎట్టి పరిస్థితుల్లో వెళ్లకుండా ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకొని పరిష్కరించాలనిసూచించారు.రెవెన్యూ శాఖకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా వచ్చిన దరఖాస్తులను ఆయా మండల తాసిల్దారులు, డివిజన్ స్థాయిలో ఆర్డిఓలు ప్రాధాన్యతగా పరిష్కరించాలన్నారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి అందిన దరఖాస్తులలో మూడు రోజుల్లోపు పరిష్కరించాల్సినవి ఇంకను 47 దరఖాస్తులు ఉన్నాయని... ఇందుకు గల కారణాలను ఆయా మండల తాసిల్దార్లను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై తగు సూచనలు జారీ చేశారు. జిల్లా అధికారులందరూ కూడా వారి శాఖలకు సంబంధించి వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు నాణ్యతగా పరిష్కరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ప్రజల



నుండి అందిన విజ్ఞప్తులలో కొన్ని... చిన్నమండెం మండలం టీ.చాకిబండ గ్రామం అంపాబత్తిన పల్లె కు చెందిన కే శేఖర్ రెడ్డి.... తనకు పిఎం కిసాన్ రైతు భరోసా లబ్ధి రావడం లేదని విచారించి వాటిని మంజూరు చేయాలని జిల్లా కలెక్టరుకు అర్జీ సమర్పించారు. రాయచోటి పట్టణ బోస్ నగర్ కు చెందిన పి రుక్సానా.... ప్రభుత్వం ద్వారా తనకు మంజూరైన ఇంటి నిర్మాణానికి సిమెంటు కడ్డీలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ అర్జీ సమర్పించారు.పీలేరు మండలం రేగల్లుకు చెందిన టి దేవేంద్ర.... తను బిటెక్ ఇంజనీరింగ్ కోర్స్ పూర్తి చేశానని, అనుకోకుండా విద్యుత్ ప్రమాదంలో ఒక కాలు రెండు చేతులు తీసేశారని, పూర్తిగా మంచానికి పరిమితం అయ్యానన్నారు. ప్రభుత్వం ద్వారా రూ.15 వేల పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని జిల్లా కలెక్టరుకు అర్జీ సమర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## జిల్లా ఇంచార్జ్ మంత్రి కి

## ఘనంగా స్వాగతం పలికిన జిల్లా తెదేపా నాయకులు

### – గజమాలతో స్వాగతం పలికిన మడకశిర ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు ,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

మడకశిర నియోజకవర్గం ఇన్చార్జ్ ,జన సముద్ర దినపత్రిక నవంబర్ 4,

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ శాఖామాత్యులు అనగాని సత్యప్రసాద్ శ్రీ సత్య సాయి జిల్లాకు ఇన్చార్జ్ మంత్రివర్యులుగా నియామకం పొంది మొట్టమొదటిసారి జిల్లాకు విచ్చేయుచున్న శుభ సందర్భంగా హిందూపురం కొడికొండ చెక్ పోస్ట్ వద్ద ఘన స్వాగతం పలికిన టీటీడీ బోర్డు మెంబెర్ మడకశిర శాసనసభ్యుడు ఎం.ఎస్. రాజు , మాజీ శాసనమండలి సభ్యుడు గుండుమల తిప్పేస్వామి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కన్వీనర్లు తదితర నాయకులు కలిసి సత్యసాయి జిల్లాకు విచ్చేస్తున్న ఇంచార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్ కు గజమాలతో సత్కరించి స్వాగతం పలికారు అదే సమయంలో మడకశిర ప్రాంతాన్ని రెవెన్యూ డివిజన్ గా గుర్తించాలని విన్నవించారు, ఈ కార్యక్రమానికి నియోజకవర్గ తెదేపా కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని స్వాగతం పలికారు




## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన గుంతకల్లు ఎమ్మెల్యే

జనసముద్రం న్యూస్ నవంబర్ 04 ( పామిడి )

గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం గుంతకల్లు పట్టణం నందు ఉన్న ఆయన క్యాంపు కార్యాలయం నందు గుంతకల్లు నియోజకవర్గం, లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించడం జరిగింది.ఈ సందర్భంగా గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ గుంతకల్ నియోజకవర్గానికి సంబంధించిన పేద ప్రజలు అనారోగ్యాల కారణంగా హాస్పిటల్ చుట్టూ తిరిగి డబ్బులు ఖర్చు పెట్టుకుని ఇబ్బందులు పడుతున్నారని ప్రజలు వచ్చి జరిగిన విషయాన్ని గుమ్మనూరు జయరాం కి చెప్పడం జరిగిందని, ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యుడిగా నేను వారికి అండగా ఉండాలని ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో ఈరోజు నియోజకవర్గంలోని పామిడి,గుత్తి, గుంతకల్లు మండలాల కు సంబంధించిన లబ్ధిదారులకు ఎన్డీఏ కూటమి ఏర్పడిన వంద రోజుల లోపే సుమారుగా 9,21,718 రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందించడం జరిగిందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అట్టడుగు వర్గాలైన ఎస్సీ,ఎస్టీ, బీసీ,ఓసీ, మైనార్టీ కుటుంబాలకు ఇంటికి పెద్ద కొడుకు గా ఉండి అందరిని కాపాడుకుంటూ వస్తున్నారని కచ్చితంగా మళ్ళీ ఇటువంటి ముఖ్యమంత్రి ని మనం ఆశీర్వదించాల్సిన అవసరం ఎంతైనా ఉందని గుమ్మనూరు జయరాం తెలిపారు.ఈ కార్యక్రమంలో గుంతకల్లు నియోజకవర్గం టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు మరియు ఎస్సీ,ఎస్టీ,బీసీ,ఓసి, మైనార్టీ నాయకులు అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.



## గంగమ్మ దేవస్థానానికి రంగులు,లైట్లు వేయండి

లక్కీ రెడ్డిపల్లి రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ నవంబర్ 4

లక్కిరెడ్డిపల్లి మండలానికి తలమానికమైనటువంటి అనంతపురం గంగమ్మ దేవస్థానం ప్రతి మంగళ బుధ ఆది వారాలలో వేలాదిమంది భక్తులు గంగమ్మ ను దర్శించుకుని కానుకలు ఇస్తూ వారి మొక్కులను తీర్చుకుంటూ ఉంటారు కొందరు భక్తులు శనివారం రాత్రి సమయంలోనే వచ్చి ఆదివారం ఉదయాన్నే ముక్కు చెల్లిస్తూ ఉంటారు అలాంటివారు గుడి వెలుపల లైట్లు లేకపోవడంవలన ఇబ్బందికరంగా ఉందని తెలియజేస్తున్నారు ప్రతి ఏడాది గంగమ్మ జాతర సమయంలో నీటితో శుద్ధి చేసి లైట్లు అలంకరిస్తూ ఉంటారు ఈసారి అలా కాకుండా ముందుగానే రంగులు వేయాలని సమయం కూడా తక్కువ ఉండడం వలన ఇప్పట్నుంచే పనులు ప్రారంభించాలని కోరుతున్నారు దేవస్థానం నిధులనుంచి, అలాగే భక్తాదులు ఇస్తున్నటువంటి కానుకలు టికెట్ల రూపంలో వచ్చే డబ్బు కానీ, ఇంకా దాతలు ఎవరైనా ఉంటే ముందుకు వచ్చి దేవస్థానానికి రంగులు వేయాలని కోరుతున్నారు దేవస్థాన చైర్మన్, ఆలయ ఈవో, రాజకీయ నాయకులు చొరవ చూపాలని గంగమ్మ భక్తులు కోరుకుంటున్నారు



## రాజధాని నిర్మాణానికి అన్నా

## క్యాంటీన్ నిర్వహణకు ?10 లక్షల రూపాయల విరాళం.

### - సీఎం చంద్రబాబు నాయుడు గారికి చెక్ అందజేసిన రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

అమరావతి, జనసముద్రం న్యూస్ నవంబర్ 04 రాజధాని నిర్మాణానికి, అన్న క్యాంటీన్ నిర్వహణకు, రాయచోటి నియోజకవర్గ వ్యాపారస్తులు, వర్తకుల వారు ?10 లక్షల రూపాయల విరాళాన్ని అందజేశారు. సంబంధిత చెక్ లను అమరావతి సచివాలయంలో సీఎం చంద్రబాబు నాయుడు గారికి రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి గారు అందజేశారు.

# చెక్కును అందజేసిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

జనసముద్రం న్యూస్ నవంబర్ 04 ( పామిడి )
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో, గుంతకల్లు నియోజకవర్గం, శాసనసభ్యులు ఎమ్మెల్యే గుమ్మనురు జయరాం మరియు పామిడి మండలం ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ సహకారంతో టీడీపీ సీనియర్ నాయకులు, పీ.కొండాపురం జంగాల ధనంజయ, చనిపోయిన, తన భార్య శ్రావణి కి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు ద్వారా రూ.2,4000 రూపాయలు చెక్కును అందించారు.




ఈ కార్యక్రమం లో పామిడి కొండాపురం,1వ వార్డు కు చెందిన టీడీపీ అధ్యక్షుడు వలిపి రామాంజనేయులు, మరియు జంగాల నర్సప్ప జంగల రంగస్వామి, లక్ష్మయ్య, కుల్లాయప్ప, ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

# పంచాయతీ డబ్బుని స్వాహ చేసిన.. "వైస్సార్ పార్టీ లీడర్లు" ..!!

## చెప్పేవన్నీ శ్రీరంగనీతులు...!! చేసేవన్నీ దొమ్మర గుడిసెలో పనులు..!! అంటున్న ప్రజలు..!!

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్
నవంబర్ 4 జన సముద్రం న్యూస్
అన్నమయ్య జిల్లా, రైల్వే కోడూరు నియోజకవర్గం, పుల్లంపేట మండలం, రెడ్డిపల్లి గ్రామ పంచాయతీ లో 10 లక్షల రూపాయలు నుండి 30 లక్షలు దాకా స్వాహా చేసిన,వైస్సార్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ యల్లయ్య,, సెక్రటరీ రామసుబ్బయ్య. పంచాయతీ కార్యాలయం లో కానరాని రికార్డులు...
రికార్డులను తారుమారు చేసిన రాజంపేట DLPO...
వైస్సార్ కాంగ్రెస్ పార్టీ పుల్లంపేట మండల లీడర్ ఇంట్లో పంచాయతీ రికార్డులు ఉన్నట్లు గుసగుసలాడుతున్న ప్రజలు....పుల్లంపేట మండలంలోని అన్ని పంచాయతీలో ఇదేతంతు నడుస్తున్నదని ప్రజలు, విశ్లేషకులు, అక్కడక్కడ గుసగుసలు పడుకో చెప్పుకుంటున్నారని వినికిడి..

# జిల్లాలోని ఆరు సాగునీటి సంఘాలకు ఎన్నికలను ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలి.

## జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

రాయచోటి, జనసముద్రం న్యూస్ నవంబర్ 04:
అన్నమయ్య జిల్లాలోని ఆరు సాగునీటి సంఘాలకు ఎన్నికలను ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు.
సోమవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఆర్డిఓ లు, తాసిల్దారులు, నీటిపారుదల శాఖ అధికారులతో ఈనెల 21న నిర్వహించబోయే సాగునీటి సంఘాల ఎన్నికలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.
ఈ సందర్భంగా నీటిపారుదల శాఖ ఈ ఈ భరత్, సాగునీటి సంఘాల ఎన్నికల ప్రక్రియ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు వివరించారు.
అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఈనెల 10వ తేదీ కల్లా ఓటర్ల జాబితా సిద్ధం అవ్వాలని, ఓటర్ల జాబితాలో తప్పులు లేకుండా చూసుకోవాలని ఆర్డీవోలు, తాసిల్దార్లనుఆదేశించారు.ఎన్నికలప్రక్రియలోపాల్గొనబోయే అధికారులకు మరియు సిబ్బందికి అవసరమైన శిక్షణ



కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని నీటిపారుదల శాఖ ఈ ఈ ని ఆదేశించారు.
ఈ సమీక్ష సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్,డిఆర్ఓమధుసూదనరావు,ఎస్డిసిరామసుబ్బయ్య , ఎన్నికల సెక్షన్ సూపరింటెండెంట్ నరసింహ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# 53 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకున్న వెల్దుర్తి పోలీసులు

జనసముద్రం న్యూస్, నవంబర్ 4 ,
పల్నాడుజిల్లా, వెల్దుర్తి మండలం,
మాచర్ల నియోజకవర్గం.
వెల్దుర్తి మండలం లోని కుంకుడు చెట్టు తండా వద్ద బొజ్జ బయన్న అనే వ్యక్తి వద్ద నుంచి 30 లీటర్ల నాటు సారా మరియు 200 లీటర్ల బెల్లం ఊటను వెల్దుర్తి ఎస్ఐ సిలేంద్రవలి స్వాధీనం చేసుకున్నారు. అలాగే మండాది గ్రామ శివారులో రామ్మోహన్ అనే వ్యక్తి వద్ద నుంచి 23 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకుని సారాబట్టి నీ ధ్వంసం చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు . ఈ సందర్భంగా ఎస్సై సిలింద్ర వలి మాట్లాడుతూ సారా అమ్మ రాదని,



అమ్మే వారిపై కేసులు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.


# హోంశాఖ మంత్రిని కలిసిన జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్



జనసముద్రం న్యూస్ నవంబర్ 04 ( గుత్తి )
అనంతపురం జిల్లా కు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత కు స్వాగతం పలికిన అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వెంకటశివుడుయాదవ్మరియుఅనంతపురంనియోజకవర్గ ఎమ్మెల్యే, దగ్గుపాటి ప్రసాద్, ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డి, రామలింగారెడ్డి,హరి మరియు తెలుగుదేశం పార్టీ, మరియు కూటమి నాయకులు కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మాచర్ల ఆదర్శ పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు జరిగిన పోటీ పరీక్షలు

జనసముద్రంన్యూస్, నవంబర్ 4.
మాచర్ల,పల్నాడు జిల్లా.
సర్వీస్ టు మెన్ ఈజ్ సర్వీస్ టు గాడ్ మానవసేవయే మాధవసేవ అనే సంకల్పంతో స్వామి వివేకానంద రామకృష్ణ మిషన్ ను స్థాపించి 125 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా రామకృష్ణ మఠం రాజమండ్రి వారి ఆధ్వర్యంలో, శ్రీ రామకృష్ణ సేవా సమితి మాచర్ల అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి సౌజన్యంతో విద్యార్థినీ, విద్యార్థులలో విద్యార్థి దశ నుంచే నైతిక ఆధ్యాత్మిక విలువలు పెంపొందించేందుకు ప్రతి స్కూలు, ప్రతి కాలేజీలోనూ జాగృతి పోటీ పరీక్షలు, 4.11. 2024 అనగా సోమవారం ఆదర్శ పాఠశాలలో విద్యార్థుల విద్యార్థులకు పోటీ పరీక్షలు నిర్వహించారు.



# సారు సమస్యల పైన దృష్టి పెట్టండి

## ఏం పి డి ఓ, ఎమ్మార్వో, ఎంఈఓ ల వద్దకు పలు సమస్యలు పరిష్కరించాలని కోరిన యనమల మదన్మోహన్



లక్కిరెడ్డి పల్లె రిపోర్టర్
రాయచోటి నియోజకవర్గం జనసముద్రంలో నవంబర్ 4 లక్కిరెడ్డి పల్లి మండలంలో విద్యా,ఉపాధి, భూ సమస్యలను ఉన్నతాధికారులను కలిసి సత్వరమే పరిష్కరించాలని కోరిన మండల యువ నాయకుడు యనమల మదన్ మోహన్ మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో భూ సమస్యలు, సిసి రోడ్లు, డ్రైనేజీ, విద్యా వ్యవస్థ పైన ఉన్నటువంటి సమస్యల పైన టిడిపి నాయకులతో కలిసి అధికారులకు ఏ ఏ ఊర్లలో ఏ ఏ సమస్యలు ఉన్నాయో వారికి వివరించి తొందరగా పరిష్కరించాలని కోరారు ఈ కార్యక్రమంలో మన్సూర్, వెంకట్రాంరెడ్డి, కట్టమీద ఆంజనేయులు ధన కుమార్ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మాచర్ల మున్సిపాలిటీలో దీపం 2 పథకాన్ని ప్రారంభించిన జూలకంటి

జనసముద్రంన్యూస్, నవంబర్ 4, పల్నాడు జిల్లా తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా దీపం–2 పథకం కింద సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లను అందించే కార్యక్రమాన్ని దీపావళి నుంచి ఎన్డీఏ ప్రభుత్వం అమలు చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా మాచర్ల పట్టణంలోని మున్సిపల్ ఆఫీసులో దీపం–2 పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఉచిత గ్యాస్ సిలిండర్ లను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు కొమెర దుర్గారావు,



మున్సిపల్ కమిషనర్ పోలా నరసింహారావు ,టిడిపి సీనియర్ నాయకులు సూరె యల్లమంద, కజ్జం సైదయ్య మరియు పలువురు ఎన్డీఏ కూటమి



నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# బీబీనగర్ మండల సిపిఎం కార్యదర్శిగా గాడి శ్రీనివాస్ ఎన్నిక

యాదాద్రి భువనగిరి జిల్లా
,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి
జనసముద్రం న్యూస్,నవంబర్.04:
బీబీనగర్ మండల సిపిఎం కార్యదర్శిగా గాడి శ్రీనివాస్ ఆదివారం బీబీనగర్ పట్టణంలో నిర్వహించిన మండల 8వ మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నికైనారని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ఒక ప్రకటన ద్వారా తెలియజేసినారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్ మాట్లాడుతూ నిన్న నిర్వహించిన మండల మహాసభలో గత మూడు సంవత్సరాల నుండి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బీబీనగర్ మండల వ్యాప్తంగా నిర్వహించిన ప్రజా ఉద్యమాల గురించి చర్చించుకొని మండల వ్యాప్తంగా ఉన్న సమస్యల పరిష్కారం కోసం రానున్న కాలంలో ప్రజా ఉద్యమాలనుకొనసాగిస్తామని తెలియజేశారు.
మహాసభలో బస్వాపురం ప్రాజెక్టును వెంటనే పూర్తి వడపర్తికత్వలోకి గోదావరి జలాలు తెచ్చి కత్వద్వార బీబీనగర్ చెరువును నింపి మండలంలోని అన్ని గ్రామాలకు సాగునీరు అందించాలని,ఇల్లు లేని పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్ల ఇవ్వాలని,ఇంటి నిర్మాణానికి ఆరు లక్షల రూపాయలతో పాటు ఇంటి స్థలం లేని పేదలందరికీ 150 గజాల ఇంటి స్థలం



ఇవ్వాలని,మండలంలోని వివిధ గ్రామాల మధ్యన ఉన్న లింకు రోడ్లను వెంటనే పూర్తి చేయాలని,ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సులను నడపాలని,అర్హత కలిగినవారందరికీ రేషన్ కార్డులు,పెన్షన్స్ ఇవ్వాలని, మూసీ జల కాలుష్యాన్ని అరికట్టి ప్రత్యామ్నాయంగా గోదావరి జలాలు అందించాలని,ఎయిమ్స్ కు అధిక నిధులు కేటాయించి అన్ని రకాల వైద్యము అందించాలని,స్థానిక పరిశ్రమలలో,ఎయిమ్స్ లో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, మండలంలో పూర్తయిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హత కలిగిన లబ్ధిదారులకు వెంటనే పంపిణీ చేయాలని,కాంగ్రెస్ ప్రభుత్వము ప్రకటించిన హామీలను అమలు చేయాలని,మండలంలో ఉన్న భూ పంపిన నిషేధం ఎత్తివేసి ప్రభుత్వ మిగులు భూములను భూమిలేని పేదలకు పంచాలని మహాసభలో ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగిందని అన్నారు.రానున్న కాలంలో ఈ తీర్మానాల అమలు కోసం ప్రజలను సమీకరించి ఉద్యమాలు కొనసాగిస్తామని ప్రజా ఉద్యమాలకు అన్ని వర్గాల ప్రజలు సహకారాలు అందించాలని గాడి శ్రీనివాస్ తెలియజేసినారు.అనంతరం 12 మందితో నూతన మండల కమిటీని ఐదుగురితో కార్యదర్శి వర్గాన్ని ఎన్నుకున్నారని మండల కార్యదర్శి వర్గ సభ్యులుగా గాడి శ్రీనివాస్,కందాడి దేవేందర్ రెడ్డి,సయ్యద్ ఉమర్,పొట్ట యాదమ్మ,వవల్దాస్ సతీష్,కమిటీ సభ్యులుగా ఎరుకలి బిక్షపతి,రేసు రామచంద్రారెడ్డి,బాల బోయిన జంగయ్య,బండారు శ్రావణ్,మాదారం శివకుమార్,మేకల బాబు,మంద కిరణ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైనారని శ్రీను తెలియజేశారు.

# అధికారుల నిర్లక్ష్యంతో అభివృద్ధి పనుల్లో జ్యాప్యం చేస్తున్నారని ,

## ప్రజాసమస్యలను అనుగుణంగా పనులు చేయడంలేదని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

కూకట్ పల్లి, ప్రతినిధి జనసముద్రం నవంబర్ 04 బాలాజీ నగర్ డివిజన్ కె.పి.హెచ్.బి కాలనీ ధనలక్ష్మి సెంటర్ నేతాజీ పార్కు నందు అభివృద్ధి పనులు ఆగిపోయాయని పార్కులో పారిశుద్ధ్యం, ఎలక్ట్రిసిటీ, ఇంజనీరింగ్ పనులు పెండింగ్ లో ఉండడంవల్ల అభివృద్ధి పనులు ఆగిపోయాయని స్థానికులు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు ఫిర్యాదు చేశారు. స్థానికుల ఫిర్యాదులకు మేరకు మాజీ కార్పొరేటర్ బాబురావుతోకలిసి నేతాజీ పార్కును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ
గత కొన్ని నెలలుగా నేతాజీ పార్క్ నందు పనుల్లో అధికారులు జాప్యం చేయడం వల్లనే పనులు



జరగడంలేదని ఎమ్మెల్యే అన్నారు. వాకింగ్ చేసుకునే వారికి అనుకూలంగా వాకింగ్ ట్రాక్ సరిగా లేదనీ , ఎలక్ట్రిసిటీ వల్ల పార్కులో సరైన లైటింగ్ లేకపోవడం, గత కొన్ని నెలలుగా పారిశుధ్య కార్మికులు ఎక్కడి చెత్తను అక్కడే ఉంచి నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తున్నారని ఈ విధంగా అధికారులు నిర్లక్ష్య వైఖరికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులందరూ సమన్వయం చేసుకొని 15 రోజులలో పార్క్ లో ఉన్న సమస్యలను పరిష్కరించి ప్రజలకు నేతాజీ పార్క్ అందుబాటులో ఉండే విధంగా అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాబురావు , సతీష్ ఆరోరా , ప్రభాకర్ గౌడ్ , జిహెచ్ఎంసి అధికారులు, స్థానిక నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట్ రోడ్డు లో తలెత్తిన డ్రైనేజి సమస్యను సివరేజ్ బోర్డ్ అధికారులతో,

## జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పరిశీలించిన కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు .

కూకట్ పల్లి, ప్రతినిధి జనసముద్రం నవంబర్ 04
ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ నిజాంపేట్ రోడ్డు లో డ్రైనేజీ సమస్య ఉందని తెలిసినా వెంటనే వెళ్ళి పరిశీలించడం జరిగిందని డ్రైనేజి సమస్యను పరిష్కరించడానికి బకెట్ క్లినింగ్ చేపట్టాలని, మ్యాన్ హొల్ నుండి ప్రతి మ్యాన్ హొల్ వరకు బకెట్ క్లినింగ్ ద్వారా మ్యాన్ హొల్ లో పేరుకుపోయిన పూడికను తీయాలని, అదేవిధంగా డ్రైనేజి నీరు ప్రవాహం సాఫీగా సాగేలా చూడలని ప్రతి మ్యాన్ హొల్ వద్ద పూడిక తీత తీయాలని, మ్యాన్ హొల్ లో పేరుకుపోయిన చెత్త చెదారం ను తీసి వేసి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడాలని సివరేజ్ బోర్డు అధికారులకు కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు



ఆదేశించారు. ఎక్కడ డ్రైనేజి సమస్యాత్మక ప్రాంతంగా నిత్యం పొంగే ప్రదేశాలలో, కాలనీ లలో ప్రథమ ప్రాధాన్యత గా పాత లైన్లు మార్చి కొత్త లైన్లను కలపాలని బకెట్ క్లినింగ్ పెట్టి సమస్యను పరిష్కరించాలని, ఎక్కడ సమస్య ఉంటే అక్కడే పరిష్కారం చేయాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని సివరేజ్ బోర్డు అధికారులకు తెలియచేయడం జరిగినది అని కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పేర్కొన్నారు. అదేవిధంగా ఇంకా ఏదైనా సమస్యలు ఉంటే నేరుగా నా దృష్టికి గాని కార్పొరేటర్ కార్యాలయం దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను తప్పకుండా పరిష్కరిస్తానని డివిజన్ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు తెలియచేసారు.
ఈ కార్యక్రమంలో అధికారులు డ్రైనేజీ సూపర్వైజర్ ఓం ప్రకాష్ , వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్ నాయకులు నిరంజన్ గౌడ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసి అత్యధిక మెజారిటీతో గెలిపించిన కార్యకర్తలకు

## ఎలాంటి సమస్యలు వచ్చిన అండగా ఉంటానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్ పల్లి, ప్రతినిధి జన సముద్రం నవంబర్ 04 కూకట్ పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారంనాడు మూసాపేట డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలతో స్థానిక మాజీ కార్పొరేటర్ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కార్యకర్తలు డివిజన్లో అధికార పార్టీ నాయకులు కార్యకర్తలు చేస్తున్న అరాచకాలను మరియు హైడ్రా పేరుతో ప్రజలను అధికారులు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని స్థానికంగా ఉన్న అధికార పార్టీ నాయకులు హైడ్రా పేరును అడ్డుపెట్టుకొని వసూళ్లకు పాల్పడుతున్నారని ఎమ్మెల్యేకి ఫిర్యాదు చేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా వందల కోట్ల రూపాయలతో మూసాపేట డివిజన్ ను





అభివృద్ధి చేశామని రోడ్లు డ్రైనేజీలు మంచినీటి సమస్యలు ట్రాఫిక్ సమస్యలు నిర్మూలన చేపట్టామన్నారు. ఈ ప్రభుత్వం ఏర్పడిన నుండి నియోజకవర్గానికి ఒక్క రూపాయి బడ్జెట్ కూడా ఇవ్వకపోవడంతో అభివృద్ధి కుంటుపడిందని అన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ బిజెపి పార్టీలను గెలిపిస్తే తెలంగాణ ప్రజలకు ఏమైనా న్యాయం చేశారని ప్రశ్నించారు. కాంగ్రెస్ బిజెపి పార్టీలు కుమ్మక్కై బిఆర్ఎస్ పార్టీని తిట్టడమే లక్ష్యంగా చేసుకున్నారు తప్ప అభివృద్ధి పైన దృష్టిసారించే ఆలోచన లేదన్నారు. పేదోళ్ల భవంతులను కూల్చడం మానేసి పేదోళ్ల కడుపులు కొట్టడానికి హైడ్రా తీసుకువచ్చారని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకు ఎలాంటి ఆపదలు వచ్చినా వెన్నంటి ఉంటానని ఎవరు కూడా భయభ్రాంతులకు గురికాకూడదని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్, డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ సత్యనారాయణ, జిల్లా గోపాల్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## పాత తర్లపాడులో ఆదివాసులకు దండారి ఉత్సవాల చెక్కులను అందజేత



ఖానాపూర్ నియోజకవర్గం, నవంబర్ 4, (జనసముద్రం న్యూస్): ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఖానాపూర్ మండల అధ్యక్షులుదయానంద్, ఆదేశాల మేరకు,పాత తర్లపాడు గ్రామపంచాయతీలో దండారి చెక్ ఆదివాసీలకు ఇవ్వాలని పేర్కొన్నారు. సోమవారం ఆదివాసులు దండారి ఉత్సవాల చెక్కులను పాత తర్లపాడు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బేటి రఘుపతి రెడ్డి అందజేశారు. ఖానాపూర్ ఎస్టి నియోజకవర్గంగా ప్రభుత్వం ప్రకటించింది. ఈ నియోజకవర్గంలో ఎనిమిది మండలాలలో ఆదివాసులు ఎక్కువగా ఉండి దండారి ఉత్సవాలు జరుపుకుంటున్నారు. ఆ దండారి ఉత్సవాల ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం ఉచితంగా ఆదివాసులకు చెక్కులను అందజేయనుంది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్పార్టీనాయకులు, కార్యకర్తలు, ఆదివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన రహదారిపై గల గుంతలకు వెంటనే మరమ్మత్తులు చేయాలి



యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.04,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణంలోని హన్మాపూర్,గజ్వేల్ వెళ్లే జాతీయ రహదారిలో ఆర్కే ఆసుపత్రి ఎదురుగా రోడ్డుపై పెద్ద గుంత ఏర్పడి వాహనదారులకు ఇబ్బందిగా మారిందని తరచూ అక్కడ యాక్సిడెంట్లు జరుగుతున్నాయని వెంటనే అక్కడ రోడ్డుపై ఉన్నటువంటి గుంతలను వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను స్థానికులు భువనగిరి పట్టణ ప్రజలు కోరుతున్నారు.

### జన్నారం లో చిన్న షెడ్లను నిర్మించి చిన్న వ్యాపారుల ఇబ్బందులను తొలగించాలి



జన్నారం రిపోర్టర్ జనసముద్రం న్యూస్ అక్టోబర్ 4

మంచిర్యాల జిల్లా జన్నారం పట్టణంలోని ప్రధాన రహదారికి ఇరువైపులా చిన్న షెడ్లను నిర్మించి ఇబ్బందులను తొలగించాలని చిరు వ్యాపారులు కోరారు. జన్నారం మండలంలోని పలు గ్రామాల నుంచి కూరగాయలు తదితర చిన్న వ్యాపారులు ప్రతిరోజు జన్నారం పట్టణానికి వచ్చి ప్రజలకు కూరగాయలు తదితర వస్తువులుఅమ్ముతున్నారు. సరైన మౌలిక సౌకర్యాలు లేక ఇబ్బంది పడుతున్నామని, ఎండ, వానలకు ఎక్కువగా ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. తమ కోసం చిన్న షెడ్లను నిర్మించి ఇవ్వాలని వారు కోరారు.

## నవంబర్ 6న జాబ్ మేళా నిర్వహణ జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు

జనసముద్రం న్యూస్ : నవంబర్ 4 (పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్)

పెద్దపల్లి జిల్లాలోని నిరుద్యోగ యువకులకు హైదరాబాద్ లోని కేఎల్ టెక్నికల్ సర్వీసెస్ లో ఉద్యోగాలు కల్పించుటకు ఈనెల 6న బుధవారం రోజున సమీకృత జిల్లా కలెక్టరేట్లో రూమ్ నెంబర్ 225 నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతి రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

కేఎల్ టెక్నికల్ సర్వీసెస్ హైదరాబాద్ లో 50 వేర్ హౌస్ అసిస్టెంట్, ఇతర పోస్ట్ లు ఖాళీలు ఉన్నాయని, పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని, వీరి వయస్సు 18 నుంచి 25 ఏళ్లు లోపు ఉండాలని తెలిపారు. ఈ కంపెనీలో చేరిన వారికి వేతనం నెలకు 16 వేలు ఉంటుందని, ఆసక్తి ఉన్నవారు నవంబర్ 6నన ఉదయం 11 గంటల సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో సమీకృత జిల్లా కలెక్టరేట్కు వచ్చి తమ పేరు నమెదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 7093172221 8985336947, 8121262441 నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు ఆ ప్రకటనలో తెలిపారు.

### గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పరీక్షా ప్యాడులు వితరణ



కరీంనగర్(జనసముద్రం న్యూస్): స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభా కేంద్రము అలుగునూర్ నందు తేదీ:4.11.2024 రోజున గంగిశెట్టి మధురమ్మమెమోరియల్ట్రస్ట్హుజురాబాద్ సభ్యులు గంగిశెట్టి దయాకర్ జ్ఞాపకార్థం 170 మంది పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్షా ప్యాడులను పంపిణీ చేయడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో ట్రస్టు నిర్వాహకులైన గంగిశెట్టి జగదీశ్వర్ విశ్రాంత ఉపాధ్యాయులు, సంస్థ బాధ్యులు సురేష్ బాబు విశ్రాంత హాస్టల్ వెల్ఫేర్ అధికారి పాల్గొని విద్యార్థులకు పరీక్షా ప్యాడులను కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ శివప్రసాద్ సూపరిండెంట్ శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయ బృందం సమక్షంలో పంపిణీ చేయడం జరిగినది. ఈ వితరణ కార్యక్రమంలో విద్యార్థులు పదవ తరగతి ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆశాభావం వ్యక్తం చేశారు

## పంజాల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో శివాలయం ముఖద్వారం (ఆర్చి) పునర్నిర్మాణం



యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.04,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ బీబీనగర్ పట్టణానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ పంజాల సత్తయ్య గౌడ్ కుమారుడు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పంజాల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో రూ.3,55,000/- మూడు లక్షల యాభై ఐదు వేల రూపాయలతో బీబీనగర్ పట్టణంలోని శివాలయం ముఖద్వారం (ఆర్చి) పునర్నిర్మాణానికి విరాళం అందజేశారు. ఈ సందర్భంగా పంజాల శ్రీనివాస్ గౌడ్ ను శివాలయ అయ్యప్ప సేవా సమితి సభ్యులు,గ్రామ పెద్దలు ఘనంగా చాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో శుక్లాం గురుస్వామి,అయ్యప్ప సేవా సమితి సభ్యులు గ్రామ పెద్దలు కాసుల పెద్ద సత్యనారాయణ,గ్రామ పురోహితులు ఆంజనేయులు శర్మ,గ్రామ పెద్దలు అమృతం శివకుమార్,అయ్యప్ప సేవా సమితి సభ్యులు కాసుల సత్యనారాయణ గౌడ్,కుయ్య రమేష్,మాజీ వార్డు సభ్యులు సామల వేణు,ఆవుల రమేష్,రెడ్డబోయిన మహేష్,పంజాల యాదయ్య,పంజాల ప్రసాద్ గౌడ్,పంజాల ప్రవీణ్ గౌడ్,ఎర్రోళ్ల బాల్రాజ్,ఎర్రోళ్ల మహేష్,రెడ్డబోయిన శ్రీకాంత్,గ్యాస్ బాలు,సాయిబాబా,ఆర్కిటెక్కర్ సాపతి బాలసుబ్రమణ్యం శివాలయ అయ్యప్ప సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### ఇంటి స్థలాల సమస్యను వెంటనే పరిష్కరించాలి –దాసరి పాండు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు



యాదాద్రి భువనగిరి జిల్లా (నవంబర్.04) జనసముద్రం న్యూస్ బొమ్మలరామారం మండల పరిధిలో ఉన్న మర్యాల గ్రామంలో గతంలో ఇచ్చిన ఇంటి స్థలాల సమస్యను వెంటనే పరిష్కరించాలని,ఈ రోజున సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రీవెన్స్ డే సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ గత 10 సంవత్సరాల క్రితం గ్రామంలో ఇల్లు లేని పేదలందరికీ ఇళ్ల నిర్మాణం కోసం పట్టా సర్టిఫికెట్లు ఇచ్చారని కొంతమంది రైతుల వద్ద రోడ్డు కోసం పట్టా భూమిని తీసుకున్నారని అలాంటి రైతులకు ఇంటి స్థలం చూయించి మళ్ళీ ప్రభుత్వం ఇంటి స్థలం ఇచ్చి మళ్లీ తీసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నదని స్థానిక అధికారులు కూడా ఇతర అవసరాల నిమిత్తం వాడుకోవడానికి రాజకీయ నాయకుల మాటలు విని అరులైన పేదలకు ఇచ్చిన ఇంటి స్థలాన్ని మళ్లీ తీసుకోవడానికి ప్రయత్నం చేయడం సమంజసం కాదని వారన్నారు పేదలకు ఇచ్చిన హాల్లో పేదల నీళ్ల నిర్మాణం చేసుకోవడానికి ప్రభుత్వం రుణం కూడా ఇవ్వాలని లేదంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలొ మండల కార్యదర్శి శ్రీ శైలం,నాయకులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## డివైఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులుగా మైలారం శివప్రసాద్,దయ్యాల మల్లేష్ ఎన్నిక




యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.04, భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్

భువనగిరి మండల భారత ప్రజాతంత్ర యువజన సమైక్య (డివైఎఫ్ఐ) అధ్యక్ష కార్యదర్శులుగా మైలారం శివప్రసాద్, దయ్యాల మల్లేష్ లను ఎన్నుకున్నట్లు సంఘం జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ అన్నారు. మండల మహాసభలో డివైఎఫ్ఐ అభివృద్ధి కోసం యువత ఉపాధి అవకాశాల కోసం స్థానిక యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలని భవిష్యత్తులో అనేక పోరాటాలు నిర్వహిస్తామని వారు తెలిపారు.

వీరితోపాటు మండల ఉపాధ్యక్షులుగా కుసుమ మధు,గడ్డం కనకరాజు,సహాయ కార్యదర్శులుగా పల్లెర్ల వినోద్,చందుపట్ల బిక్షపతి కమిటి సభ్యులుగా జాన సురేష్,ముడుగుల శేఖర్,గడ్డం చాణక్య లను ఎన్నుకున్నారు.

### నిస్వార్థంగా ప్రజలకు పోలీస్ సేవలు అందించడమే మన కర్తవ్యం. ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపీఎస్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ నవంబర్ 4


జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ ని మర్యాదపూర్వకముగా కలసిన 2009 బ్యాచ్ పోలీస్ సిబ్బంది.

2009 లా పోలీస్ కానిస్టేబుల్స్ గా భర్తీ అయ్యి చిత్తశుద్ధి తో ప్రజలకు పోలీస్ సేవలు అందిస్తూ 15 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈరోజు మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపీఎస్ ని కలవడం జరిగింది.

ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ..

15 సంవత్సరాలు ఎలాంటి మచ్చ లేకుండా నిజాయితీగా నిస్వార్థంగా ప్రజలకు పోలీస్ సేవలు అందించారు. ఇలానే సేవలు అందిస్తూ పదోన్నతులు పొంది ఇంకా పై స్థాయికి వెళ్లాలని ఆకాంక్షించారు. 15 వసంతాలు పూర్తి చేసుకున్నాందుకు శుభాకాంక్షలు తెలియజేసారు.

## జన్నారం మండలంలో విషాద ఛాయలు తెలంగాణ ఉపాధ్యాయ ఉద్యమ పోరాట యోదుడు మనోహర్ స్వామి మృతి



ఖానాపూర్ నియోజకవర్గం నవంబర్ 4 (జన సముద్రం న్యూస్) ఖానాపూర్ నియోజకవర్గం గంలో జన్నారం మండలంలోని పొనకల్ గ్రామానికి ఎన్నో ఉపాధ్యాయ బోధనలతో సేవ కార్యక్రమాలతో అన్నిటికంటే ముందు తెలంగాణ ఉద్యమంలో యువతను ముందుండి నడిపించినటు వంటి వ్యక్తి మనోహర్ స్వామి సోమవారం మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో హైదరాబాదులో మృతి చెందారు ఈ మృతికి జన్నారం మండలంలోని యువకులు ప్రజలు తీవ్ర మనోవేదన వ్యక్తం చేశారు స్వామి సారు చేసినటువంటి సేవా కార్యక్రమాలను గుర్తు చేసుకొని 2003 2004 2005 ల విద్యార్థినిలు విద్యార్థులు ఎంతో భావద్వే గాల తో తలుచుకున్నారు మండలంలోని తెలంగాణ ఉద్యమంలో తన సొంత ఖర్చులతో ఉద్యమానికి సరిపడా పరికరాలు గాని వాహన రావణ మార్గాలు సొంత ఖర్చులతో ఉద్యమానికి నాయకత్వం వహించిన వ్యక్తి అని కొనియాడారు అలాంటి వ్యక్తి మన మధ్యలో లేకపోయాడ ని కన్నీరు మున్నీరు అయ్యారు పట్టణ ప్రజలు ఎంతోమంది తనాకు ఆత్మ శాంతి చేకూర్చాలని వారు దేవుని ప్రార్థించారు

## బ్యూటీషియన్ కోర్సుల్లో ఉచిత శిక్షణ

యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.04,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భూధాన్ పోచంపల్లి మండలం జలాల్ పూర్ లోని స్వామి రమానంద తీర్థ గ్రామీణ సంస్థలో రెండు నెలల పాటు పదవ తరగతి పాసైన నిరుద్యోగ యువతులకు బ్యూటీషియన్ కోర్సులో ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆ సంస్థ డైరెక్టర్ పిఎస్-ఎస్ఆర్ లక్ష్మీ ఒక ప్రకటనలో తెలిపారు. 18 నుంచి 35 ఏళ్ల మధ్య వయసు గల యువతులు ఈ నెల 11వ తేదీలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. యువతలకు హాస్టల్,భోజన వసతి కల్పించడం జరుగుతుందని తెలిపారు.

## రానున్న భవిష్యత్ ఎలక్ట్రిక్ వాహనాలదే. ఇంపాక్ట్ ట్రైనర్స్ కొంగల నరసింహులు,




జనసముద్రం న్యూస్ :లక్షేటిపేట: నవంబర్ 4: రానున్న భవిష్యత్ ఎలక్ట్రిక్ వాహనాలదే అని ఇంపాక్ట్ ట్రైనర్స్ కొంగల నరసింహులు అన్నారు. సోమవారం మున్సిపాలిటీలోని కళాంజలి ఫంక్షన్ హాల్ ల్లో కార్తికేయ ఈ-బైక్స్ ఆధ్వర్యంలో ఎలక్ట్రిక్ వాహనాల గురించి అవగాహనా సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఇంపాక్ట్ ట్రైనర్స్ కొంగల నరసింహులు, జెట్టి కృష్ణ, సూరారం ప్రశాంత్ మాట్లాడుతూ.....రానున్న భవిష్యత్తు అంత ఎలక్ట్రిక్ వాహనాలదేనని అన్నారు. రాబోవు కాలంలో ఈ-బైక్స్ వేగంగా అభివృద్ధి చెందుతుందని, దేశ జనాభాలోమూడు వంతుల జనాభా అనారోగ్యకరమైనగాలి,శబ్ద కాలుష్యానికి గురవుతున్నారని వీటిని ఎదుర్కొనడానికి ప్రభుత్వాలు ఎంత ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ పరిశుభ్రమైన రవాణాకు మారుడంలో ప్రజలు కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు. వీటికి ఎలక్ట్రిక్ బైకులు అనుకూలమైన పరిష్కారాన్ని అందిస్తున్నాయని తెలిపారు. పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరలను దృష్టిలో ఉంచుకుని ఈ-బైక్ లు సామాన్యులకు కుడా అందుబాటు ధరలో ఉండే విధంగా కంపెనీ తయారు చేయడం జరిగిందని అన్నారు. పర్యావరణహితానికి ఎలక్ట్రిక్ వాహనాల ప్రాధాన్యత పేరిగిందని గత కొంతకాలంగా విద్యుత్ వాహనాల వినియోగం విరివిగా పెరిగిందని అన్నారు. దీనికితోడు ప్రభుత్వాలు సైతం వీటిపై ద్రుష్టి పెట్టాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొడిమ్యాల శ్రీశైలం, కూకట్ల రాజ్ కుమార్ యాదవ్, పెంచాల జమున తదితరులు పాల్గొన్నారు.

## జోనల్ స్థాయి స్పోర్ట్స్ మీట్ కు పూర్తి ఏర్పాట్లు చేసాం. కళాశాల ప్రిన్సిపల్ రమా కళ్యాణి.



జనసముద్రంన్యూస్: లక్షెట్టిపేట :నవంబర్ 04: సాంఘీక సంక్షేమ బాలికల పాఠశాలలో స్పోర్ట్స్ మీట్ కు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని ప్రిన్సిపల్ రమా కళ్యాణి తెలిపారు. సోమవారం పాఠశాలలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు.

ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రామాకళ్యాణి మాట్లాడుతూ...... కాళేశ్వరం జోన్ పరిధిలోని పెద్దపల్లి, ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు జిల్లాలకు చెందిన పది పాఠశాలల విద్యార్థులు దాదాపు పదమూడు వందల మంది ఈ జోనల్ స్థాయి స్పోర్ట్స్ మీట్ లో ఈ నెల 11 నుండి 14 వరకు నాలుగు రోజులు పాల్గొనున్నారు. వారందరికి అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ఆయా పాఠశాలలకు చెందిన పిఈటిలు, పీడీలు ప్రిన్సిపాల్ లు సీనియర్ స్టాఫ్ తో పాటు ప్రైవేట్ పాఠశాలల నుండి పిఈటీలను వినియోగించుకుని జోనల్ స్థాయి స్పోర్ట్స్ మీట్ ను విజయవంతం చేస్తామని అన్నారు. ప్రజాప్రతినిధులను అధికారులను ఈ స్పోర్ట్స్ మీట్కు హాజరుకావల్సిందిగా విజ్ఞప్తి చేశామని తెలిపారు.


### జన్నారం తహసిల్దార్ ఎదుట ముగ్గురిని బైండోవర్ చేసినట్లు తెలిపిన –: ఎస్సై రాజా వర్ధన్




జన్నారం రిపోర్టర్ జనసముద్రం న్యూస్ అక్టోబర్ 4

మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని బస్టాండ్ ఏరియాలో ఆదివారం రాత్రి న్యూసెన్స్ చేసిన మహమ్మద్ అవేజ్, మహమ్మద్ తాబేజ్ చిలువేరి కార్తీక్ అనే ముగ్గురిని తాసిల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్సై రాజ వర్ధన్ సోమవారం తెలిపారు. ఆ ముగ్గురు వ్యక్తుల తల్లిదండ్రులు పిలిపించి వారి ముందు కౌన్సెలింగ్ ఇచ్చామన్నారు. అనంతరం బైండోవర్ చేశామన్నారు. మరోసారి పునరావృతము అయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు

### నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న పొట్టోల శ్యామ్ గౌడ్



యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.04,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన సురకంటి బాల్ రెడ్డి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల్ అధ్యక్షుడు సురకంటి సత్తి రెడ్డి,పిఎసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్,తుపల్లి కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### పివి శ్యాంసుందర్ రావును మర్యాదపూర్వకంగా కలిసిన బీబీనగర్ బిజెపి నాయకులు



యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.04,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ బీబీనగర్ పట్టణ బిజెపి నాయకులు బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు పీవీ శ్యామ్ సుందర్ రావును మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం బీజేపీ నాయకులు గోరుకంటి శివకుమార్ వివాహ వేడుకకు హాజరవ్వాల్సిందిగా కోరుతూ వారికి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం జిల్లా నాయకులు పొట్ట నవీన్ కుమార్,దేవరుప్పల పృథ్వి రాజ్ పాల్గొనడం జరిగింది.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# రెండు రోజుల్లో ధాన్యం తూకం వెయ్యకపోతే...

- మెదక్ -సంగారెడ్డి ప్రధాన రహదారిని దిగ్బంధం చేస్తాం..
- ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు పుర్ర ప్రభాకర్....



మెదక్ జిల్లా ప్రతినిధి,
నవంబర్ 04 ( జనసముద్రం న్యూస్):-

కొల్చారం మండల సంగాయిపేట గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం రోజు ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పుర్ర ప్రభాకర్ మాదిగ మాట్లాడుతూ, వరి కోసి 20 రోజులు అవుతున్న, ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చెయ్యకపోవడం, మరియు అకాల వర్షాలు పడడంతో రైతులు చాలా భయాందోళనకు గురవుతూ చాలా అవస్థలు రైతులు ఎదుర్కొంటున్నారని ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు

రెండు రోజుల్లో ధాన్యం తూకం వేసి కొనుగోలు చేయకపోతే, సంగారెడ్డి- మెదక్ ప్రధాన రహదారిపై, సీఎం దిష్టిబొమ్మ దగ్ధం చేస్తూ, రోడ్డు దిగ్బంధం, చేసే అవసరం ఉంటుందని, వారు తెలిపారు,

కాబట్టి తక్షణమే ధాన్యం కొనుగోలు చెయ్యాలని వారు డిమాండ్ చేశారు

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎర్రోళ్ల సంజీవయ్య, రైతులు, దేవయ్య లక్ష్మయ్య భూమయ్య, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు

# పబ్బతి వెంకటయ్య కుటుంబాన్ని పరామర్శించిన సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జన సముద్రం న్యూస్ నవంబర్ 4

మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన పబ్బతి వెంకటయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గోపా డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ మృతుని భార్య సుగుణమ్మ, కుమారులు సుధాకర్, ప్రభాకర్,కర్ణాకర్ లను పరామర్శించి వెంకటయ్య పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు...

ఈ పరామర్శలో సమ్మి గౌడ్ వెంట గాజుల రవి, పబ్బతి ప్రశాంత్ గౌడ్, చాగంటి రాము,పబ్బతి సారంగం,చాగంటి శ్రీనివాస్,తండ సంపత్, కంచ కటయ్య,పబ్బతి రవీందర్,పబ్బతి సత్యనారాయణ, ముదురుకోల సందీప్, పలుస రాకేష్,గుడాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదు పై ప్రభుత్వ కార్యాలయానికి రావద్దు అంటున్న అటెండర్ రవి పై జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో ఫిర్యాదు : స.హ చట్టం కార్యకర్త , సోషల్ వర్కర్ బొబ్బిలి సత్యనారాయణ

జనసముద్రం న్యూస్ నవంబర్ 4
(పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్)

పెద్దపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అటెండర్ గా విధులు నిర్వహిస్తున్న రవి తేదీ: 23/10/2024 రోజున తాను సెలవులో ఉండి కూడా స.హ. చట్టం కార్యకర్త , సోషల్ వర్కర్ బొబ్బిలి సత్యనారాయణ కు ఫోన్ చేసి ఎంపీడీవో శ్రీనివాస్ గౌడ్ జాయిన్ అయ్యిండు అన్న కొంచెం తగ్గియి నాలుగు రోజులు ఉండని నేను చెబుతున్న నా వర్షన్ లో చెబుతున్న కొంచెం పని చేసుకోని అని మాట్లాడారని బొబ్బిలి సత్యనారాయణ మాత్రం రూల్, చట్టం , జీ.వో ప్రకారం పని చేయాలని ఎందుకు చేయట్లేదని తాను మాట్లాడగా అటెండర్ రవి ఆయన ఇప్పుడే జాయిన్ అయిండు మళ్లీ ఇప్పుడే బండలు పారేయకు మరి అయింత మళ్లీ అటే పీకిండనుకో మళ్లీ సత్తం మేము మళ్ళీ ఎవడు వస్తాడు మళ్లీ ఎటు ఉరుకుడు మేము సచ్చిపోయే కాలం అత్తది మళ్ళీ ఈయన పోయిండు అనుకో మళ్లీ ఎవరు రావాలి అన్నాడు. మరి పని చేయాలి కదా అని బొబ్బిలి సత్యనారాయణ అనడంతో దాన్ని నేను ఏదో క్లోజ్ చేయిస్తా చట్టాలు నాకు తెలుసు ఈ రెండు మూడు రోజులు రావద్దు నేను ఫోన్ చేస్తా అప్పుడు రా అంటూ అటెండర్ రవి తనకు సంబంధం లేకుండా తన అటెండర్ ఉద్యోగ విధులకు వ్యతిరేకంగా పనిచేస్తూ తన పై అధికారి అయిన ఎంపీడీవో జి.శ్రీనివాస్ కు వత్తాసు పలుకుతూ ఫిర్యాదుదారుడైన బొబ్బిలి సత్యనారాయణ ను ఎంపీడీవో జి శ్రీనివాస్ ను కలువనివ్వకుండా ఏదైతే తన ఫిర్యాదు పై ఏమి జరిగిందో అని తెలుసుకొనివ్వకుండా చేశారని అంతే కాకుండా మండల ప్రజా పరిషత్ కార్యాలయం పెద్దపల్లికి సమస్యలపై గ్రామాల నుండి రకరకాల పనులకై వచ్చే ప్రజలను కూడా ఎంపీడీవోను కలవనివ్వకుండా చేయడం కార్యాలయ సిబ్బందిని కూడా ప్రజలు కలవనివ్వకుండా ఏదో ఒకటి చెప్పి బయటకు పంపేస్తున్నాడని గతంలో కూడా చాలా ఆరోపణలు ఉన్నాయని అటెండర్ రవిపై శాఖపరమైన తగు చర్యలు తీసుకోవాలని తేదీ: 4 నవంబర్ 2024 సోమవారం రోజున పెద్దపల్లి జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో ఫిర్యాదు దరఖాస్తు చేశానని బొబ్బిలి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఓద్ది సురేష్ పార్థివదేహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే మురళి నాయక్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ నవంబర్ 4

మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 28వ వార్డుకు చెందినటువంటి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాట భాస్కర్ బావగారైనటువంటి ఒద్ది సురేష్ గుండెపోటుతో మరణించగా వారి పార్థివదేహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్ డిసిసి అధ్యక్షులు జేన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి అనంతరం వారి యొక్క కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారి యొక్క కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా ఆదుకుంటుందని అండదండగా ఉంటుందని అధైర్య చెందవద్దని వారి యొక్క కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గణపురపు అంజయ్య అలాగే వార్డు సీనియర్ నాయకులు పట్టణ ప్రధాన కార్యదర్శి బొల్ల రాజు, 14వ వార్డు కౌన్సిలర్ ,పోతరాజు రాజు, వార్డ్ యూత్ నాయకులు జిలుగుల భాస్కర్ యాదవ్ ,కొవ్వకుల వినయ్ కుమార్, వర్డ్ యూత్ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు...

# కమిటీ హాల్ నిర్మాణ పనులను ప్రారంభించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్





కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం నవంబర్ 04

124 అల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని మహాత్మా గాంధీ నగర్ లో యాభై లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మిస్తున్న కమిటీ హాల్ నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ గా మాట్లాడుతూ కమిటీ హాల్ నిర్మాణం నాణ్యత ప్రమాణాలతో వీలైనంత త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. కాలనీలో చిన్న చిన్న ఫంక్షన్లు జరుపుకోవడానికి, సమావేశాలు నిర్వహించుకోవడానికి కమిటీ హాల్ కాలనీ ప్రజలకు ఉపయోగపడుతుందని అన్నారు. కార్యక్రమంలో పాండుగౌడ్, ప్రదీప్ రెడ్డి, షౌకత్ అలీ మున్నా,, వెంకట్ యాదవ్, ఇంద్రసేన రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పోశెట్టిగౌడ్, పద్మయ్య, గణేష్, సతీష్, నాగరాజు, ప్రేమ్ చంద్, సతీష్ గౌడ్, రాజు, సుమిత, ఏఇ రాజీవ్, వర్క్ ఇస్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం 3 లక్షల 74 వేల 703 రూపాయలు వసూళ్లు: జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



జనసముద్రం న్యూస్ : నవంబర్ 4
(పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్)

రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం రామగుండం లోని సదానందం సినిమ థియేటర్ యజమాని నుంచి 3 లక్షల 74 వేల 703 రూపాయలను వసూలు చేయడం జరిగిందని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

పెద్దపల్లి జిల్లాలోని రామగుండం కార్పొరేషన్ లో ఉన్న సదానందం సినిమా థియేటర్ ఆస్తి పన్ను గత 5 సంవత్సరాల నుండి చెల్లించని కారణంగా రామగుండం మున్సిపల్ కమిషనర్ ద్వారా వచ్చిన దరఖాస్తుకు రామగుండం తహసీల్దార్ కుమార స్వామి ద్వారా సంబంధిత సినిమా థియేటేర్ ప్రతినిధులకు నోటీసులు జారీ చేసి, ఆస్తి పన్ను చెల్లించని పక్షంలో రెవెన్యూ శాఖ ఆస్తి నీ స్వాధీనం చేసుకుని వేలం నిర్వహిస్తుందని నోటీసులు జారీ చేయడంతో సినిమా థియేటర్ ప్రతినిధులు బకాయిలో ఉన్న ఆస్తిపన్ను 3 లక్షల 74 వేల 703రూపాయలను సోమ వారం చెల్లించడం జరిగింది. మరియు ఇదే విదంగా ఇంకో (8) మంది రామగుండం కార్పొరేషన్ కి ఆస్తి పన్ను బకాయి ఉన్నారని వారికి కూడ తహసీల్దార్ రామగుండం నోటీసులు జారీ చేశారని వారు కూడ చెల్లించని పక్షం లో చట్టప్రకారం వారి ఆస్తులను రెవిన్యూ శాఖ ద్వారా స్వాధీన పర్చుకుని వేలం ద్వారా బకాయిలు వసూలు చెయ్యడము జరుగుతుంది. అని ఈ 8 మంది లో ఒక సినిమా థియేటర్ యజమాని హైకోర్టు నూ ఆశ్రయించి స్టే పొందేందుకు ప్రయత్నం చేసినప్పటికీ సకాలంలో తహసిల్దార్ రామగుండం హైకోర్టు లో కౌంటర్ దాఖలు పర్చి వారికి స్టే రాకుండా కూడా అడ్డుకోవడం జరిగిందని అన్నారు.వారి వివరాలు 1.దేవప్ప కవిత టాకీస్ వారు 3448763/- ఆస్తి పన్ను, 2.లోటస్ ఎంబీఏ కళాశాల వారు 1467845/- రూపాయల ఆస్తి పన్ను, 3.నారాయణ సురేందర్ రెడ్డి రామిరెడ్డి గురువారెడ్డి 2407960 4. వీరాంజనేయ ఇండస్ట్రీస్ 1840006/- రూపాయల, 5.ఫణి జూనియర్ కళాశాల 900013/-6. ముక్క నరసింహమూర్తి 2543229/- 7. శివా రెడ్డి 1167350/- రూపాయల, 8. కాసరి పాపయ్య 258546/- రూపాయల ఆస్తి పన్ను దీర్ఘ కాలికంగా జిల్లాలో వివిధ స్థానిక సంస్థలకు ఆస్తి పన్ను బకాయి ఉన్నాయని అన్నారు.ఆస్తి పన్ను బకాయి ఉన్నవారు వీలైనంత త్వరగా చెల్లించగరని లేనిచో అందరి పై ఇలాగే రెవిన్యూ రికవరీ చట్టం ద్వారా పన్ను భాఖాయిలని వసూలు చేసేందుకు తహసిల్దార్ ల ను రంగంలోకి దించుతనని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రపంచ ట్రాక్టర్ యజమానుల దినోత్సవం" ప్రతిపాదన:

## ట్రాక్టర్ యజమానుల కృషికి గౌరవం రాజశేఖర్ రెడ్డి



(జనసముద్రం న్యూస్ కరీంనగర్ నవంబర్ 4)

ప్రపంచవ్యాప్తంగా వ్యవసాయంలో ట్రాక్టర్ల అద్భుతమైన ప్రాముఖ్యతను గుర్తించేందుకు మరియు ట్రాక్టర్ యజమానుల అంకితభావాన్ని గౌరవించేందుకు ప్రతి సంవత్సరం నవంబర్ 6న "ప్రపంచ ట్రాక్టర్ యజమానుల దినోత్సవం"ని జరుపుకోవాలని ప్రతిపాదన వచ్చింది.

ఇది వ్యవసాయ రంగంలో ఒక కొత్త సంచలనానికి దారి తీసే అవకాశం కలిగించే రోజు.

ఈ దినోత్సవం ద్వారా ట్రాక్టర్ల అద్భుత కృషిని గుర్తించి, ప్రపంచవ్యాప్తంగా వ్యవసాయ ఆర్థిక వ్యవస్థలను బలపరిచే విధంగా దీనిని ప్రజలకు చేరువ చేయడమే లక్ష్యం.

"ట్రాక్టర్లు ఆధునిక వ్యవసాయాన్ని సమూలంగా మార్చాయి," పొలాలను దున్నడం, విత్తనం చల్లడం, పంటలను రవాణా చేయడం వంటి ఎన్నో కీలక పనుల్లో ట్రాక్టర్లు కీలక పాత్ర పోషిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆరు ఖండాల్లో ఇవి వ్యవసాయ అభివృద్ధికి మద్దతుగా నిలుస్తున్నాయి. అంతేకాకుండా, ఈ యంత్రాలు సంవత్సరంలో 11 నెలల పాటు నిరంతరాయంగా పని చేస్తూ, వ్యవసాయఉత్పత్తిసామర్థ్యాన్నిమరింతపెంచుతాయి," అని వివరించారు.

నవంబర్ 6న జరుపుకోవడానికి ఈ తేదీకి ప్రత్యేకంగా ప్రాముఖ్యత ఉంది. "6 అంకె ఆరు ఖండాలను సూచిస్తుంది, మరియు 11 అంకె ట్రాక్టర్లు 11 నెలల పాటు పనిచేసే విషయాన్ని గుర్తుచేస్తుంది," అని రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు.

ఈ దినోత్సవం ద్వారా ట్రాక్టర్ యజమానుల అంకితభావాన్ని గౌరవించడం మాత్రమే కాదు, ప్రజల్లో కూడా వారి కృషి పట్ల గౌరవభావాన్ని పెంపొందించడానికి ఇది ఒక అద్భుతమైన అవకాశం. "ప్రపంచ ట్రాక్టర్ యజమానుల దినోత్సవం" ను యునైటెడ్ నేషన్స్ ఆర్గనైజేషన్ ద్వారా గుర్తింపునిచ్చేందుకు సర్వత్రా కృషి జరుగుతోంది.

ప్రతిపాదిత దినోత్సవం ద్వారా వ్యవసాయ రంగానికి ఈ ట్రాక్టర్లు అందించే అపార సహకారాన్ని గుర్తించి, ప్రపంచవ్యాప్తంగా రైతులు మరియు ట్రాక్టర్ యజమానుల జీవితాలను సురక్షితంగా ఉంచడంలో సహకరించే దిశగా దీనిని పరిగణిస్తున్నారు.

పంటలు సాగు చేసేది మనము ప్రపంచాన్ని పోషించేది మనము అని అన్నారు

# ఆటో బోల్తా పడి యువకుడు మృతి





జనసముద్రం న్యూస్ దొనకొండ ప్రతినిధి

స్థానిక దొనకొండ మండలంలోని దొనకొండ పంచాయితీలో గల బ్రహ్మ రావు పేటకు చెందిన బత్తుల నారాయణ కుమారుడు గురు ప్రసాద్ వయస్సు 15 సంవత్సరాలు జిల్లా పరిషత్ హై స్కూల్లో పదవ తరగతి చదువుతున్నాడు గురు ప్రసాద్ అయ్యప్ప స్వామి మాలలో ఉన్నందున అద్ద రోడ్డు లో గల అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో భోజనం చేసి మిత్రులతో కలిసి ఆటోలో ఇంటికి బయలుదేరుతుండగా కేజీబీవీ గురుకుల పాఠశాల మలుపు వద్ద ఆటో అదుపుతప్పి తిరగపడగా తీవ్ర గాయాలు కావటంతో మెరుగైన వైద్యం కోసం వినుకొండకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు కొడుకు అకాల మరణం చెందటంతో కుటుంబ సభ్యులు రోదన అక్కడున్న ప్రజలను కంటతడి పెట్టిస్తుంది

# 10 కోట్ల రూపాయలతో మాచర్లలో ఆధునీకరణ పనులు చేపడుతాం : ఎమ్మెల్యే జూలకంటి



జనసముద్రంన్యూస్ నవంబర్ 4, పల్నాడు జిల్లా, మాచర్ల.

రాష్ట్రంలోనే మాచర్ల మున్సిపాలిటీ చాలా అధ్వాన స్థితిలో ఉందని, ఏ విధంగా ఈ మునిసిపాలిటీ నీ అభివృద్ధి పథంలో తీసుకురావాలో ప్లాన్ చేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. త్వరలో 10 కోట్ల రూపాయలతో మాచర్ల పట్టణాన్ని అభివృద్ధి చేస్తామని సోమవారం జరిగిన మున్సిపాలిటీ సమావేశంలో ఎమ్మెల్యే జూలకంటి అన్నారు. అలాగే మాచర్ల పట్టణ అభివృద్ధికి కృషి చేస్తామని బ్రహ్మారెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో బకాయిలు ఉన్నమాట వాస్తవం అన్నారు.




# మెదక్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా సుహాసిని రెడ్డిని కలిసిన కొల్చారం మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు

మెదక్ జిల్లా ప్రతినిధి , నవంబర్ 4
( జనసముద్రం న్యూస్):-
కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగులగారి మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుముల సుహాసిన్ రెడ్డి గారి ప్రమాణ స్వీకారానికి భారీగా తరలించడం జరిగింది.

ఈ సందర్భంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి , మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ తరఫున శాలువాతో పూల బొకేతో ఘనంగా సన్మానించి సుహాసిని రెడ్డి గారికి చిరు జ్ఞాపక బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగుల గారి మల్లేశం గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ ట్రెజరర్ చందాపురం రెడ్డి, గౌడ సంఘం అధ్యక్షుడు గజినీ



వెంకట గౌడ్, ఎస్ఎస్సి జిల్లా కార్యదర్శి మారెల్లి అనిల్ కుమార్ , కొల్చారం మాజీ ఎంపీపీ సావిత్రి రెడ్డి, మైనార్టీ సెల్ మండల ప్రెసిడెంట్ సయ్యద్ అక్రం, కిసాన్ సెల్ మండల ప్రెసిడెంట్ అచ్చన్నపల్లి శ్రీరాములు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి , మాజీ ఎంపిటిసి




చంద్రశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్లు రామ్ రెడ్డి, నాగరాణి నర్సింలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆగం గౌడ్, సత్యనారాయణ, పహాస్, నాగభూషణం గౌడ్, సీనియర్ నాయకులు కుమార్ గౌడ , జనార్దన్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, పెద్ద శ్రీశైలం, నరేష్, నర్సా గౌడ్, కొల్చారం మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్లపై ధాన్యాన్ని పోసి ప్రమాదాలకు కారణం కావొద్దు

**- రోడ్లపై ధాన్యం కుప్పలు పోస్తే కఠిన చర్యలు.**
**- విలేకరుల సమావేశంలో చిగురుమామిడి ఎస్సై బండి రాజేష్**

చిగురుమామిడి: జనసముద్రం న్యూస్ నవంబర్ 4: రోడ్లపై ధాన్యాన్ని పోసి నల్ల పరదాలు కప్పడం వల్ల ధాన్యం కుప్పలు కనపడక ధాన్యము కుప్పకు ఢీకొని ప్రయాణికులు ప్రమాదాలకు గురైన సంఘటనలు చాలా ఉన్నాయని,రోడ్లపై ఎవరు కూడా ధాన్యాన్ని కుప్పలు పోయవద్దని కరీంనగర్ జిల్లా చిగురుమామిడి ఎస్ఐ బండి రాజేష్ తెలిపారు.రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని రోడ్లపై ధాన్యాన్ని పోయవద్దని ఎస్సై రైతులను కోరారు.రోడ్లపై ధాన్యం పోయడం వల్ల వాహనదారులు మోటార్ సైకిల్ వాహనదారులు



రాత్రి సమయాలలో అది గమనించక ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. వ్యవసాయ పొలాల వద్ద,ఇండ్ల వద్ద లేదా ఇతర ప్రదేశాలలో ధాన్యం పోయడానికి ఏర్పాటు చేసుకోవాలని,నిర్లక్ష్యంగా రోడ్లపై ధాన్యం పోసి అమాయక ప్రజల ప్రాణాలు పోవడానికి కారణం కావొద్దు ఎస్సై హెచ్చరించారు.రోడ్లపై ధాన్యం పోసి రాత్రి సమయంలో నల్ల కవర్ కప్పి చుట్టూ రాళ్లు పెట్టడం వల్ల అది గమనించని మోటార్ సైకిల్ వాహనదారులు ధాన్యం కుప్పకు తగిలి ప్రమాదలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రోడ్లపై ధాన్యం పోయవద్దని రైతులకు సూచిస్తున్నట్లు తెలిపారు.ఎవరైనా ధాన్యాన్ని రోడ్లపై నిర్లక్ష్యంగా పోస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.రోడ్డు ప్రమాదాల నివారణ గురించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై వివరించారు.

# మతోన్మాద రాజకీయాలు దేశానికి ప్రమాదం సిపిఐఎం పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్

చౌటుప్పల్ జనసముద్రం న్యూస్ నవంబర్ 4
భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు చౌటుప్పల మున్సిపాలిటీ రెండవ మహా సభ స్థానిక తంగడిపల్లి రోడ్డు లో గల పిబి గార్డెన్స్ నందు అవ్వాలిరామేశ్వరిఅధ్యక్షతనమహాసభనిర్వహించుకోవడం జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎం డి జహంగీర్ గారు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా దేశంలో అశాంతి అలజడి అవుతుందని మతం వేరు అని రాజకీయం వేరని రాజ్యాంగం పేర్కొంటే దీనికి భిన్నంగా బిజెపి సర్కారు మతాన్ని రాజకీయాలను కలగా పులగం చేసింది ప్రధాని నరేంద్ర మోడీ అభివృద్ధిపై కేంద్రీకరించకుండా ప్రజల



భావోద్వేగాలను రెచ్చగొట్టి మాట్లాడుతున్నారు మత రాజకీయాలను వ్యతిరేకించాలని ప్రజల్ని కోరారు గత15సంవత్సరాలు బిజెపి పాలనలు నిరుద్యోగాన్ని పెంచింది మహిళలపై దాడులు తీవ్రతరం అయ్యాయి సామాన్యుల ఆదాయాన్ని కొల్లగొట్టే విధంగా ధరల పెరుగుదల ఉన్నది అనేక వాగ్దానాల చేసిన బిజెపి పరిపాలనలో వైఫల్యం చెందింది అని అన్నారు తదనంతరం చౌటుప్పల సిపిఎం పార్టీ మున్సిపల్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా నాయకులు కల్లూరి మల్లేశం మాటూరి బాలరాజు బట్టుపల్లి అనురాధ బూర్గు కృష్ణారెడ్డి ఎండి పాషా బండారు నరసింహా గోశిక కరుణాకర్ గొప్ప గోని లక్ష్మణ్ ఆకుల ధర్మయ్య శ్రీనివాస్ అవ్వాలి రామేశ్వరి మల్లేశం యు రమేష్ కామిశెట్టి ప్రభాకర్ ఆర్టీవో పాషా బొడ్డు అంజిరెడ్డి ఎండి ఖయ్యూం తదితరులు పాల్గొనడం జరిగింది

# హరిత ప్రపంచాన్ని సృష్టిద్దాం. పర్యావరణ కాలుష్యాన్ని నివవారిద్దాం హరిత మిత్ర అవార్డు గ్రహీత. మొక్కల సంరక్షకులు. దైద వెంకన్న

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ నవంబర్ 4
మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో బయ్యారం జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ ఏర్పుల వీరస్వామి పదవి విరమణ పొందు తున్న సందర్భముగా ఆదివారం సాయంత్రం వారికి శుభాకాంక్షలు తెలుపుతూ వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో శిఖసంతోషలతో క్షేమంగా ఉండాలని వారికి కుటుంబ సభ్యుల సమక్షంలో వీరస్వామి దంపతులకు పూల మొక్కను బహూకరించి ఆ మొక్కనుకాలేజీఆవరణంలో మొక్కలు నాటించారు.
ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ.. . .
ప్రతి ఒక్కరు ఈ లాంటి సందర్భాల్లో మొక్కలు



నాటాలని అన్నారు.జీవకోటి మనుగడకు చెట్లే ఆధారమని చెట్లూ లేకుంటే మనుషులు.జీవజాతులు బ్రతుకలేవని దీని కోసం అందరం చేయి చేయి కలిపి మొక్కలు నాటాలని తెలిపారు.నేను ఇప్పటి వరకు. పుట్టిన రోజు.పెళ్లి రోజు.పదవి విరమణ. చనిపోయిన రోజు. పెద్ద కర్మలు.సంవత్సరికాల సందర్భాల ల్లో ఇప్పటి వరకు లక్ష మొక్కలకు పైగా అందించనాని అన్నారు.16 సంవత్సరాలుగా పూర్తి స్థాయిలో మొక్కల కోసమే నా జీవితం అంకితం చేసి ఇప్పటి వరకు 16 లక్షల మొక్కలు నాటి వృక్షాలుగా చేశానని నేను చేసిన కార్యక్రమాల ను గుర్తించిన ప్రభుత్వం ఎన్నో అవార్డులు రివార్డులు ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ డి ఎం హెచ్ ఓ అంబాల.అంబరీష సంఘమిత్ర కుటుంబ సభ్యులు. వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సిసిఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**- ప్యాక్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి..**
**- పలువురిని పరామర్శించి ఆర్థికసాయం అందచేసిన ఎమ్మెల్యే సత్యం**

చొప్పదండి(జనసముద్రం న్యూస్):
మండలంలోని రుక్మాపూర్ గ్రామంలో శివ శివాని కాటన్ జిన్నింగ్ మిల్లులో సిసిఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి పత్తి కొనుగోలు కేంద్రాన్ని అధికారులు, స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం. అనంతరం చాకుంట గ్రామంలో ప్యాక్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రంతో పాటు వెదురుగట్ట గ్రామంలో డిసిఎంఎస్ ద్వారా కొత్తగా అనుమతులు పొంది రైతుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి కొనుగోలు కేంద్రాన్ని



ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రైతులు ప్రభుత్వరంగ సంస్థ అగు సిసిఐ కి నాణ్యమైన పత్తి తీసుకొచ్చి మొదటి రకం ధరను పొందాలన్నారు. అనుమతులు లేకుండా ప్రైవేటు వ్యక్తులు ఎవరైనా తక్కువ ధరలకు కొంటూ రైతులను మోసం చేయాలని చూస్తే మాత్రం చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. వెదురుగట్ట గ్రామంలో తాటిచెట్టు పై నుండి పడి నడుం విరిగి మంచానికే పరిమితమైన గీతా కార్మికుడు మద్ది లచ్చయ్యను పరామర్శించి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందించి, భూపాలపట్నం గ్రామానికి చెందిన ఎనగందుల సుకుమార్ చిన్న వయసులోనే అకాల మరణం చెందంతో వారి కుటుంబ సభ్యులను కూడా పరామర్శించి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. రాబోవు రోజుల్లో వీరు కుటుంబాలను ప్రభుత్వం తరపున అన్నిరకాలుగా ఆదుకోవడానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న నూతన కలెక్టర్ హనుమంతరావు

యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.04,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్
యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.
జిల్లాకు నూతనంగా వచ్చిన కలెక్టర్ హనుమంతరావుకు ఈ ప్రజావాణి మొదటిది కాగా నూతన కలెక్టర్కు అర్జీదారులు తమ సమస్యలను విన్నవించుకోవడానికి అధిక సంఖ్యలో తరలివచ్చారు.అర్జీదారులు ఒక్కొక్కరిగా వచ్చి నూతన కలెక్టర్కు తమ సమస్యలను విన్నవించుకున్నారు.నూతన అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి



కూడా ఆర్జీలను స్వీకరించారు.

# శ్రీ కృష్ణవేణి హై స్కూల్లో 'డ్రగ్స్ అవేర్నెస్' కార్యక్రమం




చొప్పదండి(జనసముద్రం న్యూస్):
చొప్పదండి పట్టణంలో శ్రీ కృష్ణవేణి హై స్కూల్లో మత్తు పదార్థాల వినియోగం పరిణామాలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల కరస్పాండెంట్ కే.పద్మాకర్ రెడ్డి మాట్లాడుతూ దేశాభివృద్ధిలో కీలకమైన యువత మాదకద్రవ్యాల బారినపడుతున్నారు. మత్తు పదార్థాలు వివిధ రూపాల్లో లభిస్తుండడంతో ధూమపానం మద్యపానం వంటివి క్రమంగా జీవితంలో భాగమై పలువురు విచక్షణ మరిచి నేరాలకు పాల్పడుతున్నారు. మాదక ద్రవ్యాలకు బానిసలుగా మారవద్దని విద్యార్థులకు తెలపడం జరిగింది. డ్రగ్స్ వినియోగం వాటి వల్ల జరిన్ నష్టాల గురించి ఎక్సైజ్, చైల్డ్ వెల్ఫేర్ వారు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై కె.లక్ష్మణ్, చైల్డ్ వెల్ఫేర్ డిస్టిక్ కోఆర్డినేటర్ సంపత్, కానిస్టేబుల్ స్వప్న మిషన్ పరివర్తన కమ్యూనికేటర్ మాలతి కృష్ణవేణి హై స్కూల్ ఇన్చార్జ్ మేడి శంభయ్య, ప్రిన్సిపాల్ సాంబరాజు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉట్నూర్ లో జరగనున్న రాష్ట్రస్థాయి గిరిజన క్రీడోత్స వాల పోటీలకు ముమ్మర మైన ఏర్పాట్లు

ఖానాపూర్ నియోజకవర్గం అక్టోబర్ 4
(జనసముద్రం న్యూస్)
ఉట్నూర్ మండల కేంద్రంలోని కొమరం భీం ప్రాంగణంలో మంగళవారం నుండి రాష్ట్రస్థాయి గిరిజన క్రీడోత్సవాలు జరగనుండగా సోమవారం క్రీడలకు సంబంధించినటువంటి మైదానాన్ని శుభ్రంగా ఎలాంటి లోపాలు జరగకుండా మైదానాన్ని ముమ్మర ఏర్పాట్లను నిర్వహిస్తున్నామని ఐటీడీఏ (పి ఓ)అధికారి కుష్బూ గుప్త తెలిపారు రాష్ట్రంలో వివిధ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్నటువంటి 33 జిల్లాల గిరిజన విద్యార్థిని విద్యార్థులు దాదాపుగా 1650 కి పైగా బాలబాలికలు క్రీడాలో పాల్గొంటారని అధికారులు తెలిపారు క్రీడాలు



పాల్గొనే విద్యార్థులు ఉపాధ్యాయులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు


# విద్యార్థులకు లాప్టాప్ లు బహుకరించిన మంత్రి సీతక్క



జనసముద్రం నవంబర్4 బ్యూరో చీఫ్ :
ఉన్నత విద్యా సంస్థల్లో సీట్ల సంపాదించిన పలువురు విద్యార్థులకు ల్యాప్ టాప్ లు బహుకరించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి,గ్రామీణ నీటిపారుదల మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు మంత్రి సీతక్క విద్యార్థులకు ఇస్తున్న కాస్మోటిక్, డైట్ చార్జీలు భారీగా పెంచిన సందర్భంగా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ తీర్మానం చేసిన సమావేశం.
చార్జీలు పెంచేందుకు కృషిచేసిన మంత్రి సీతక్కను ఘనంగా సన్మానించిన గిరిజన గురుకులాలు ఆశ్రమ పాఠశాలల టీచర్లు, ఉపాధ్యాయ సంఘాలు 100% ఫలితాలు సాధించిన పాఠశాలల ప్రిన్సిపాల్స్ ను సన్మానించిన మంత్రి సీతక్క

# బొర్రోళ్ల గూడెం స్టేజి వద్ద ఆర్టీసీ బస్సు బోల్తా

యాదాద్రి భువనగిరి జిల్లా (నవంబర్.04)
జనసముద్రం న్యూస్ చౌటుప్పల్ మండలం బొర్రోళ్ల గూడెం స్టేజ్ వద్ద సోమవారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.మిర్యాలగూడ డిపోకు చెందిన ఎక్స్ ప్రెస్ బస్సు బోల్తా కొట్టింది.ఈ ప్రమాదంలో పలువురు ప్రయాణికులకు గాయాలయ్యాయి.గాయపడిన వారి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.ప్రమాదానికి కారణం అతివేగమే అని ప్రయాణికులు తెలిపారు.ఘటన స్థలానికి పోలీసులు చేరుకొని దర్యాప్తు చేపట్టారు.



# పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించాలి:-మాజీ సర్పంచులు




జనసముద్రం నవంబర్ 04: డిండి :
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించాలని నల్లగొండ జిల్లా డిండి మండల పరిధిలోని బొగ్గులదోన మాజీ సర్పంచ్ తండు కవిత చంద్రయ్య,గోనబోయినపల్లి మాజీ సర్పంచ్ మాధవయ్య అన్నారు.పెండింగ్ బిల్లులను చెల్లించాలని శాంతియుత నిరసనకు ఛలో హైదరాబాద్ కు పిలుపునిచ్చిన నేపథ్యంలో సోమవారం కార్యక్రమానికి వెళ్లకుండా డిండి మండల పోలీసులు ముందస్తుగా మాజీ సర్పంచ్లను అరెస్టు చేయడం జరిగింది.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్లు మాట్లాడుతూ ముందస్తు అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని వారు అన్నారు.

# ఖాజాపూర్ తండాలో కొనుగోలు కేంద్రం ప్రారంభం

జనసముద్రం న్యూస్, నవంబర్ 4
చిన్న శంకరంపేట్ మండలం, మెదక్ జిల్లా:
చిన్న శంకరంపేట్ మండలంలోని ఖాజాపూర్ తండాలో సోమవారం గ్రామ పెద్దల సమక్షంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు శివ గ్రామ పెద్దలు యువకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.



Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram